


నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 38 ఆదివారం, నవంబర్ 02, 2025 , పేజీలు - 12 వెల : 2/-





# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం



2లో



- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి..పలువురికి గాయాలు

ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు

క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స

ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ



రాయ్‌పూర్, నవంబర్ 01: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ మిగతా2లో...

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



పాట్నా, నవంబర్ 01: ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మిగతా2లో...

## కారు షెడ్డుకు పోయింది...

●బిల్లా రంగాలు ఆటో ఎక్కారు ●బోరబండలో సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్



హైదరాబాద్,నవంబర్ 1: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

మిగతా2లో...



2లో

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

- అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, నవంబర్ 01: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి మిగతా2లో...



## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 01: పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. మిగతా2లో...

## అహనా పెళ్లంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం - ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర - బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం - కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్




హైదరాబాద్, నవంబర్ 01: అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిగతా2లో...



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

/హైదరాబాద్, నవంబర్ 01: తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందు కు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ మిగతా2లో...

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

**శ్రీకాకుళం, నవంబర్ 01:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# కాంగ్రెస్ అభయహస్తం కాదు...భస్మాసుర హస్తం

## ● జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్

**హైదరాబాద్,నవంబరు 1:** అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. ఆది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు.

# రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్డీయేవి విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహద పడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిం దన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**/హైదరాబాద్,నవంబరు 1:** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కారు షెడ్డుకు పోయింది...

(మొదటి పేజీ తరువాయి)

పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎంఅన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డల కు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.

# పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

## ● గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 1:** ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు

# పోక్సో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**- బాధితురాలినే పెళ్లాడిన దోషికి శిక్ష రద్దు!**



**హైదరాబాద్ చర్చ ప్రతినిధి నవంబర్** పోక్సో కేసులో దోషికి పడిన పదేళ్ల శిక్షను రద్దు చేసిన సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద అసాధారణ అధికారాలను వినియోగించిన ధర్మాసనం నిందితుడు బాధితురాలినే వివాహం చేసుకుని, బిడ్డకు తండ్రయిన వైనంఈ నేరం కామంతో కాకుండా ప్రేమతో జరిగిందని కోర్టు వ్యాఖ్య భార్యాబిడ్డలను జీవితాంతం పోషించాలని నిందితుడికి స్పష్టమైన షరతుఈ తీర్పును ఇతర కేసులకు ఉదాహరణగా పరిగణించరాదని స్పష్టీకరణమైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సంపూర్ణ న్యాయం అందించే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకు సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి విధించిన శిక్షను రద్దు చేసింది. కేసులోని విలక్షణమైన వాస్తవాలు, ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది.కేసు నేపథ్యం ఏమిటంటే.మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఓ వ్యక్త

# స్థలదాతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయిల్ ఫాం రైతులు



**చర్చ, అశ్వారావుపేట:** దమ్మపేట మండలం మల్లారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు నిమిత్తం అవసరమైన ఒక ఎకరం స్థలాన్ని రావు జోగిబాబు ఆయన తండ్రి రావు సత్యనారాయణ జ్ఞాపకార్థం ఉచితంగా అందించారు. సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల ఈ ప్రాంత ఆయిల్‌ఫామ్ రైతులకు విద్యుత్ సరఫరా కష్టాలు తొలగి పరిస్థితి మెరుగు కానుంది. ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులకు, సబ్ స్టేషన్ మంజూరు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు, స్థల దాత జోగిబాబుకి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఆయిల్ పామ్ రైతులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చర్చ, అశ్వారావుపేట:** మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి శివారులోని మామిడి తోటలో దర్భగూడెం గ్రామానికి చెందిన అన్నమునేని శ్రీను (45) అనే వ్యక్తి శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీను అశ్వారావుపేట లోని కూరగాయల దుకాణంలో రోజుకూలిగా పనిచేస్తూ ఉండేవాడు. అశ్వారావుపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అర్బన్ హౌసింగ్ కాలనీలో అంగన్వాడి కేంద్రాలను ఆరంభించిన ఎమ్మెల్యే



**(చర్చ, జగిత్యాల నవంబర్ 1)** జగిత్యాల లోని నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మరో విద్యా కేంద్రాన్ని ప్రారంభించారు. శనివారం అర్బన్ హౌసింగ్ కాలనీ లోని చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రెండు అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి డా నరేష్ సీడీపీఓ మమత, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల లక్ష్మణ్, చెట్ పెల్లి సుధాకర్, దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్, క్యాదసు నవీన్, తొలిప్రేమ శ్రీనివాస్, పోతునుక మహేష్, ఆరుముల్ల పవన్,రామగిరి రమేష్, స్వామి, ఖలీల్, రాజు, గంగాధర్, అధికారులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 9న సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా


**చర్చ, మణుగూరు:**సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళా ఏర్పాటు చేసినందుకుగాను సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ అత్యంత బాధ్యతగా చేపట్టే సామాజిక కార్యక్రమాల్లో బాగంగా మణుగూరు ఏరియా సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతి యువకుల కోసం అతి పెద్ద జాబ్‌మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుండడం సంతోషకరమైన అంశం అన్నారు. 7వ తరగతి మొదలు, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఎంబిఏ, యంసిఏ, పీజీ పూర్తి చేసిన వారికి పేరుగాంచిన హైద్రాబాద్ కంపెనీలలో మంచి వేతనంతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు చెప్పారు. ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులు, మెడికల్ కోర్సులుపూర్తి చేసిన వారికి కూడా జాబ్ మేళా లో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస కి ఓటు అడి నైతిక హక్కు లేదు

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్ చర్చ ప్రతినిధి నవంబర్** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని పలు కాలనీల్లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి గారు పాదయాత్ర చేశారు.



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.రెండేళ్లుగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లేయాలని అడిగే నైతిక హక్కు ఆ పార్టీ కార్మికులకు లేదు. స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయి. ఇక్కడ దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ.. మజ్లిస్ పార్టీ ఓట్ల కోసమే ఇక్కడ పోటీ చేస్తోంది. ఇక్కడి ప్రజలు గూండాయిజాన్ని, రౌడీయిజాన్ని అంగీకరించబోరు. సమస్య ఉందని ఒక్క ఫోన్ కాల్ చేస్తే మీ సమస్యలను తీర్చేందుకు మేం ముందుంటాం. స్థానిక ఎంపీగా నేను అనేక నిధులు ఈ ప్రాంతానికి తీసుకొచ్చి, అనేక కార్యక్రమాలు చేపట్టాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గం చుట్టుపక్కల నియోజకవర్గాలు అభివృద్ధి చెందాయి. కానీ జూబ్లీహిల్స్ మాత్రం అభివృద్ధి చెందలేదు. గతంలో బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ ను గెలిపించారు. ఈ సారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు కూడా భావిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి ఓటేయాలని కోరుతున్నాం. అంతేకానీ వేరే పార్టీల్లాగా రాజకీయాలు చేయాలని అనుకోవట్లేదు. మా నిజాయతే మా పార్టీని గెలిపిస్తుందని నమ్ముతున్నాం. బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కొంచెం కూడా జూబ్లీహిల్స్ లో లేదు. కాంగ్రెస్ ను కూడా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. బీజేపీకి గెలుస్తుందని ధీమాతో ఉన్నాం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెంట తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు బండ కార్తీక, ఎర్రగడ్డ డివిజన్ ఎన్నికల ఇన్ చార్జి మేకల సారంగపాణి, బీజేపీ సీనియర్ నేతలు, స్థానిక కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను కార్యకర్తలకు కిషన్ రెడ్డి గారు దిశానిర్దేశం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి చంద్రబాబు, పవన్

**హైదరాబాద్, నవంబర్ 01(చర్చ):**
తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ బరిలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఇక బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నా యి. నవీన్ యాదవ్ విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి, ప్రచారంను షురూ చేయ గా.. ఇప్పటికే మంత్రులు గల్లీగల్లీ తిరుగుతున్నారు. మాగంటి సునీత గెలుపు బాధ్యతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భుజస్కంధాలపై వేసుకొని ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ ప్రచారపర్వంలోకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం అడుగుపెట్టనున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు పొత్తులో ఉన్నాయి. ఆ మూడు పార్టీలతో ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుం ది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. దీంతో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ను ఆహ్వానించే యోచనలో తెలంగాణ బీజేపీ అగ్రనాయకత్వం ఉన్నట్లు సమాచారం. పార్టీ కీలక నేతల బృందాన్ని అమరావతి పంపించి ఇద్దరు అగ్రనేతలను ప్రచారానికి రమ్మని ఆహ్వానించాలా. లేక.. పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, హోంశాఖ మంత్రి అమిత్ షాకు విషయం చెప్పి వారి ద్వారా ఎన్నికల ప్రచారంకు ఆహ్వానం అందించాలా అనే విషయంలో తెలంగాణ బీజేపీ నేతలు మల్లగుల్లాలు పడుతు న్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సెటిలర్ల ఓట్లు కీలకంగా ఉన్నాయి. ముఖ్యంగా సినీ పరిశ్రమకు చెందిన వారు గణనీయంగా ఉన్నారు. మూడు లక్షల మంది ఓటర్లలో సీమాంధ్ర ఓటర్లు లక్షన్నరకుపైగానే ఉన్నారని, ఇందులో కాపు సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ముస్లీం మైనార్టీ వర్గాల తరువాత అత్యధికంగా ఉన్నారని బీజేపీ అంచనా వేసింది. అంతేకాదు.. సినీరంగం ఓట్లు 30వేలు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు 25వేల మందికిపైగా ఉన్నారు. వారి ఓట్లను ఆకట్టు కోవాలంటే చంద్రబాబు, పవన్ ఇద్దరు అగ్రనేతలను ప్రచారానికి రప్పిస్తే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు.

# వెలిచాల ప్యానెల్ కు మద్దతుగా ప్రభం జనం

**- వేల సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు అర్బన్ మెంబెర్స్**
**- ఎక్కడా చూసినా వెలిచాల ప్యానల్ ఘన విజయమనే చర్చ**
**- పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న ప్రజలు.**

**చర్చ :- కరీంనగర్** అర్బన్ బ్యాంకు ఎన్నికల సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బలపరిచిన ప్యానల్ కు మద్దతు వేలాదిమంది ప్రభంజనం గా తరలివచ్చారు. కరీంనగర్ తో పాటు వివిధ గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు అర్బన్ ఓటర్లు ఈ ప్యానెల్ కు ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున వచ్చారు. ఎక్కడా చూసినా వెలిచాల ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారనే చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఇదే అంశం కరీంనగర్ లో హాట్ టాపిక్ గా మారింది. అర్బన్ బ్యాంక్ ఓటర్లంతా వెలిచాల ప్యానల్ వైపే మొగ్గు చూపుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. మార్పు కోసం వివాదాల నుంచి విశ్వాసం వైపు నడిపించేందుకు అర్బన్ బ్యాంక్ ఓటర్లు ఆసక్తి చూపుతున్నారు. ఈ మేరకు వెలిచాల రాజేందర్ రావ్ బలపరిచిన ప్యానల్ అభ్యర్థుల గెలుపునకు సహకరిస్తున్నారు. పోలింగ్ నేపథ్యంలో మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో వెలిచాల రాజేందర్ రావు తోపాటు ముఖ్య నేతలు తమ అభ్యర్థుల చేయాలని అభ్యర్థించారు. దీంతో ప్రజలు అర్బన్ బ్యాంక్ ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కచ్చితంగా ప్యానల్ అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.




కరీంనగర్ అర్బన్ బ్యాంకు దశ దిశ మహర్దశ పట్టేందుకు వెలిచాల ప్యానల్ ని బలపరుస్తున్నామని పలు ఓటర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మొత్తానికి అర్బన్ బ్యాంక్ ఎన్నికల నేపథ్యంలో చరిత్ర సృష్టించే దిశగా వెలిచాల ప్యానల్ ముందుకు కదులుతుంది. అర్బన్ బ్యాంకు చరిత్రలోనే చారిత్రాత్మక తీర్పును అర్బన్ బ్యాంకు మెంబర్లు ఇవ్వబోతున్నారు. వేలాదిమంది ప్రజలు, అర్బన్ బ్యాంకు ఓటర్ల మద్దతు తమ పానెల్ కచ్చితంగా విజయం సాధిస్తామని వెలిచాల రాజేందర్రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు నిదర్శనం పోలింగ్ సందర్భంగా వేలాది మంది తరలి రావడమేనని పేర్కొన్నారు. తమకు మద్దతుగా పెద్ద ఎత్తున జన సందోహం తను రావడంతో తమ ప్యానెల్ లో మరింత రెట్టింపు ఉత్సాహం ఉరకలేస్తుందన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

**చర్చ:- కరీంనగర్. వేములవాడ**
జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం



నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.మెనూ ప్రకారం భోజనం అందించాలివేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధ నను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## పంట నష్టపోయిన రైతుల కన్నీటి వ్యధ, గోడును పట్టించుకోండి

**- ఎకరాకు 40 వేల నష్టపరిహారం అందించాలి**
**- కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి పంట ఏ స్థితిలో ఉన్న కొనుగోలు చేయాలి**
**- చొప్పదండి రైతాంగాన్ని ఆదుకోవాలని చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు.**





చర్చ :- కరీంనగర్ రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వ్యవహారం ఉందని , మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు గా వ్యాఖ్యానించారు. తుఫాన్, అకాల వర్షాల వల్ల చొప్పదండి మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం రోజున బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ.40వేలు ఖర్చు అవుతుందని, అందుకే రైతులకు ఎకారానికి రూ.40 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యాసంగి పంటకు కింటాల్ కు 500 బోనస్ ఇస్తామని రైతులను మోసం చేసిందని, గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు కూడా సుమారు పంట నష్టం వాటిల్లిందని, అంతకు ముందు ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు సుమారు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అపుడు వరద ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎకరాకు రూ.పదివేల పరిహారం ప్రకటించారు. కానీ ఆ బాధిత రైతులకు ముఖ్యమంత్రి ప్రకటించిన ఆర్థిక సహాయం ఇప్పటి వరకు అందించిన దాఖలాలే లేవన్నారు. ఈ ఏడాదే కాదు, గత ఏడాది కూడా ప్రకృతి వైపరీత్యాలకు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరిహారం సరిగా అందించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 23 నెలల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంటనష్టమెంత, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయం ఎంతనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుస్నాబాదులో పంట నష్టపోయిన తారమ్మకు అం దించిన నష్టపరిహారం మాదిరిగానే ప్రతి ఒక్క రైతుకి పరిహారం అందించాలని కోరారు. అకాల వర్షానికి తడిసిపోయిన పంట ఏ పరిస్థితుల్లో ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాలు, తేమ, తరుగు పేరిట రైతాంగాన్ని వేధించకుండా, పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేసి, బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ శాసనసభ్యురా లు బొడిగె శోభా గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు మోగిలి మహేశ్, మాజి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, మాజి మండల అధ్యక్షుడు మావురపు సుదర్శన్ రెడ్డి,తోట కోటేష్, గొల్ల గట్టయ్య, జక్కుల శంకర్, సింగిరెడ్డి భూమిరెడ్డి, మోగిలి సారయ్య, దొంతిసారపు సంపత్ కుమార్,కాయిత సాయి కృష్ణ,ఉకంటి నర్సింహ రెడ్డి, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, అర్ధవెల్లి శ్రీను, బొడిగె సురేష్, జాగిరి రాజేందర్, అనుమాండ్ల కోటేష్, రాపల్లి శ్రీనివాస్ జక్కుల అంజయ్య, తాళ్లపల్లి రవి ,గాండ్ల వేణు ,అఖిల్ , సురేష్,బొడిగె ఆదిత్యా, దుస రాజు, అకిల్, శ్రీను,శ్రీకాంత్, ఆకాష్ ఉన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ చే ఆటోస్టాండ్ అడ్డా ప్రారంభం



జగిత్యాల చర్చ :జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనిలో అక్కడి ప్రజలు జగిత్యాల పట్టణం తోపాటు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు అనువుగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ అడ్డాను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.అర్బన్ హౌసింగ్ కాలని లో ఆటో స్టాండ్, బస్ స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల లక్ష్మణ్, చెట్ పెల్లి సుధాకర్ తొలిప్రేమ శ్రీనివాస్ చింత సుధీర్, రామగిరి రమేష్, స్వామి, ఖలీల్, రాజు,ఫజల్, అక్మల్, సలీం, సోహెల్, లతీఫ్, ఫజల్, ఇమ్రాన్, శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేదాంతపురంలో కార్తీక వనసమారాధన



చర్చ, అశ్వారావుపేట:కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారమైన శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక వనసమారాధన ఏర్పాటు చేశారు. అశ్వారావుపేట మండలంలోని వేదంతాపురం గ్రామ సమీపంలోగల అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న అతి పురాతన అమ్మవారి ఆలయం వద్ద కొన్ని సంవత్సరాలుగా ప్రతి కార్తీకమాసంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగానే ఆదివారం 11వ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వేదాంతాపురం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన మహా వన అన్నసమారాధన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## క్లైయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

**- ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యత వివరించాలి**
**- కలెక్టర్ పమేలా సత్పతి**






చర్చ :- కరీంనగర్
దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు(బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు) ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి.. నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు.. క్లైమ్ చేయకుండా వదిలేశారన్నా రు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లైమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని.. వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పోర్టల్ ను ప్రవేశపెట్టింద న్నారు.గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు.పదేళ్లు ఖాతాను వినియోగించకుండా ఉంటే లోకి వెళ్తుందన్నారు. ఎవరైనా వివరాలు సమర్పిస్తేనుంచి యాక్టివేట్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ.. క్లీన్ చేయని డిపాజిట్లు, బీమా, పీఎఫ్ వంటి వాటపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేవైసీ, ఫోన్ నెంబర్, అడ్రస్, అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ముందు చూపుతో ఆలోచిస్తే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీజీఎం సోలంకి మాట్లాడుతూ కలెక్టర్ చొరవతో రెండు నెలల్లో కొన్ని ఖాతాలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ఎస్ఎల్ బీసీ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ.. క్లైమ్ చేయని ఆస్తుల ను అర్హులకు అప్పగించాలనే ఉద్దేశంతో 90 రోజుల క్యాంపెయిన్ ను జిల్లాల వారీగా ప్రారంభించినట్లు వివరించారు. మీ వద్ద ఉన్న వివరాలతో బ్రాంచ్ కి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు.యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి మాట్లాడుతూ క్లైమ్ చేయని ఖాతాదారులను కనుక్కునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ మాట్లాడుతూ.. నామినీ పేరు నమోదు చేయకపోవడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పై మరింత అవగాహన పెంచాలన్నారు.ఈ సందర్భంగా ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలువురికి సెటిల్మెంట్ లెటర్లు అందజేశారు.

## బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా హుజురాబాద్ మున్సిపల్ ఆఫీస్ నందు అవగాహన కల్పించడం జరిగింది





చర్చ :- కరీంనగర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్ బి బి స్కీమ్ డాక్టర్ అశ్విని తానాడే వాకాజీ గారు మాట్లాడుతూ ఆక్ట్ గురించి ఎక్కువగా అవగాహన కార్యక్రమాల్లో నిర్వహించి గర్భస్థ ఆండ శిశు మరణాలని తగ్గించాలని మరియు దేగ ఆపరేషన్ ఎక్కువగా నిర్వహించాలని, మొదటి బిడ్డగా ఆడపిల్ల జన్మించి రెండవసారి గర్భం దాల్చిన మహిళలకు ఆడ మగ మధ్య లింగ భేదాలు లేకుండా ఉండాలి అనే విషయాలను అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డి ఎం అండ్ హెచ్ ఓ. వెంకటరమణ గారు, మున్సిపల్ కమిషనర్ గారు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ




చర్చ, పాల్వంచ:సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం పాల్వంచలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద అమరవీరుల సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. కూడు, గూడు, నీడ లేని పేదల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని, ఉన్నతమైన చదువులు, ఉన్నత కుటుంబాలను వదిలి ఈ విప్లవోద్యమంలో చేరి పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేశారని అన్నారు. ఆ క్రమంలోనే రాజ్యం చేత, అనారోగ్యం తో, రాజకీయ శత్రువులతో అనేకమంది అమరవీరులు అమరులయ్యారని చెప్పారు. గోదావరిలోయ పరిహాక ప్రాంతంలో 11 లక్షల 50వేల ఎకరాల భూమిని ఆదివాసుల కోసం, పేద ప్రజల కోసం పోడు కొట్టించి పంచిపెట్టారని, పట్టాలు ఇప్పించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు రక్తతర్పణం చేసి సాధించుకున్న 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తెస్తుందని, ఇవన్నీ కూడా భారతదేశాన్ని ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టడమేనని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేస్తుందని, వారిపై పిడి, ఉపా, దేశద్రోహం, అర్బన్ నక్సలైట్లని అనేక చట్టాలను తీసుకువచ్చి హింసిస్తుందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మహేష్, లాజర్, రాములు, సంతోష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ కాలనీలో ఇందిరా మహిళా శక్తి సదస్సు



చర్చ, సత్తుపల్లి:మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళలు తమ నెలవారి వాయిదాలు దళారుల చేతికి చిక్కకుండా నగదు రహిత లావాదేవీలు జరిపే విధంగా అవగాహన కల్పించారు. బ్యాంకు లావాదేవీలపై స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యవహరించవలసిన తీరును, ఫోన్ పే యాప్ ద్వారా నగదు చెల్లింపు విషయాలపై సీఆర్పి షేక్ రహీమ చిత్రపటాలు చూపిస్తూ వైకుంఠపాళి ఆటతో వివరించారు. ఈ సందర్భంగా సిసి రామారావు మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలు ధనాన్ని వృథా చేయకుండా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, తన కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ పాగా జమలమ్మ, సిఎస్పి పాలకుర్తి రాణి, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## తడిసిన వడ్లని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**- మాజీ మంత్రి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి**




నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి నవంబర్ 1 నల్గొండ లోని ఆర్జాలభావి కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులను పరామర్శించిన మాజీ మంత్రి సూర్యపేటజగదీష్ రెడ. జిల్లాలో ఎక్కడ చూసినా హృదయవిదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి.. పంటలు నష్టపోయి పుట్టెడు దుఃఖం లో విలవిలలాడుతున్నారు రైతులు..ప్రభుత్వం చేతకాని తనం ఓ వైపు, ప్రకృతి ప్రకోపం ఓ వైపు అన్నదాతలు బలైయ్యారు.జిల్లా మంత్రులు కమిషన్లు, సంపదన మీదనే దృష్టి సారించారు.. .విదేశీ టూర్ల ల్లో జల్సాలు చేస్తున్నారు.. దోచుకోవడం మీదనే వారి దృష్టి అంతా..రైస్ మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు లంచాలు మింగి వారికి సాగిలపడ్డారు మంత్రులు...ఫలితంగా మిల్లర్లు రైతులను పిక్కు తింటున్నారు... ఎక్కడ చూసినా మొలకలు వచ్చిన డాన్యం కనబడుతుంది... పత్తి రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. కేసీఆర్ సర్ సీఎం గా వున్నప్పుడు నిబంధనలు అన్ని పక్కన పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని పత్తిని మొతం కొన్నాము.. మరి ఇప్పుడెమో ప్రభుత్వం రైతులను ఏడిపిస్తున్నది.. యూరియా కొరతతో కొన్ని రోజులు ఏడిపించింది.. ఇప్పుడు ధాన్యం కొనక ఎడిపిస్తున్నది.... తుఫాన్ తో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలి.... తడిసిన ధాన్యాన్ని కూడా షరతులు లేకుండా కొనాలి.. లేకుంటే పార్టీ తరఫున ప్రభుత్వం నీ నిలదీస్తం... రైతులు కూడా బయటికి వచ్చి మంత్రులను లను వెంటపడి నిలదీయాలి.. ఎక్కడికక్కడ ప్రశ్నించాలి.. తిరుగుబాటు చేస్తేనే న్యాయం జరుగుతుంది...

# మహాత్ములారా! వందనములు



గత నెల అరకులో గల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలకు వెళ్లాను. అక్కడి కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినులను మరియు సిబ్బందిని ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశం ఇవ్వవలసిందిగా కోరారు. సందేశ అనంతరం ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే క్రమంలో ఒక వ్యక్తి, సార్! మంచివారిగా ఉండాలంటే ఏం చేయాలన్నారు. నేను సింపుల్ గా మనిషి మనిషిగా జీవించే ప్రయత్నం చేస్తూ విలువల గల జీవితాన్ని కలిగి ఉండాలన్నాను. విలువలు గల జీవితం అంటే ఏంటని మరలా ప్రశ్నించాడు, దానికి ఇదిగో జవాబు..నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు తళుకుబెళుకు రాళ్లు తట్టేడేలా? చాటు పద్యములను చాలదా ఒక్కటి విశ్వదాభిరామ వినుర వేమ! దీని భావం:- నిజమైన మంచి నీలమణి ఒక్కటే చాలు, అంతేకానీ ఊరికే మెరిసెడి గాజురాళ్ళు తట్టేడు ఉన్నా వ్యర్థమే కదా! చాటు పద్యమును ఒక్క దానిని విన్ననూ చాలును కదా దాని బదులు అనేక రసహీన పద్యములు ఎన్ని వింటే ఏం ప్రయోజనం? ఇది అర్థం. అలాగే వ్యక్తులు, అనేకంగా ఉన్నా, విలువలతో జీవించే వ్యక్తులు సమాజానికి ఎంతో మేలు చేస్తారు. వారే మహాత్ములు. అలాంటి వారి కోసమే సృష్టి ఇంకా..... ఇంకా.... కొనసాగుతోంది. ప్రకృతి వారినే చూస్తూ గర్విస్తుంది. ఇది చాలుకదా ఆ జీవితానికి! అన్నింటికన్నా ముందు క్రమశిక్షణా విలువలను కలిగి ఉండాలి. ఇక క్రమశిక్షణ రెండు రకాలు. అంతర క్రమశిక్షణ, బాహ్య క్రమశిక్షణ. ఈ రెండింటిలో అంతర క్రమశిక్షణ ఎప్పుడూ ఒకే మాదిరిగా నిలకడగా విలువలతో ఉంటుంది. దీనికి విరుద్ధంగా బాహ్య క్రమశిక్షణ పైపై నటనతో కేవలం తాత్కాలిక విలువలను కలిగి ఉంటుంది. ఒక విధంగా మోసపూరితమైనదే. నటనతో ఉండే క్రమశిక్షణ. టైం బీయింగ్ కోసమే! క్రమశిక్షణకు మారుపేరుగా త్రీ "డి" స్ గా చెప్పవచ్చు. అవే... డిసిప్లేన్, డివోషన్, డీసెన్సి అనేవి. ఈ మూడు ఎక్కడ గమనించబడితే అక్కడ క్రమశిక్షణా విలువలు గమనించబడుతుంటాయి. దీంతో సదరు వ్యక్తులు మరియు సిస్టమ్స్ వర్ధిల్లుతుంటాయి. ముఖ్యంగా అంకితభావంతో అభివృద్ధి గోచరిస్తుంది. అంకితభావంతో కార్యదీక్షాతత్వం అలవడి కార్యం సఫలం అవుతుంది. అందుకే ఎక్కడైనా, ఎవరైనా క్రమశిక్షణను కలిగి ఉంటే ఖచ్చితంగా వారు విజయ పథంలో పయనిస్తారు. క్రమశిక్షణ లేని ఏ వ్యవస్థా కరెక్టుగా రాణించదు. ఒకవేళ రాణించిన నిలుపుకోలేదు, నిలువదు కూడా! ఇక వ్యక్తి మంచివాడిగా ఉండాలంటే, మంచి విలువలతో నివసించాలంటే మొదట క్రమశిక్షణా విలువలను ఆపాదించుకోవాలి. ఆ తదుపరి ప్రముఖమైన ఐదు ఘనమైన సుగుణాలను కలిగి ఉండాలి. అవి 1.అడ్జస్మెంట్ 2.అండర్స్టాండింగ్ 3.లవ్ 4.ఎంపథి 5.సింపథి లనేవి. క్రమశిక్షణ విలువలతో పాటు ఈ ఐదు సుగుణాలను కలిగి ఉంటే ఖచ్చితంగా ఉన్నతమైన వ్యక్తిత్వాలను కలిగి ఉన్నట్లే. ఇక వారే మహాత్ములుగ గమనించబడుతుంటారు. 1) అడ్జస్మెంట్:- దీనినే సరిపెట్టు, సర్దుబాటు, క్రమపరుచు, మరియు వ్యత్యాసాలను సరి చేయడంగా చెప్పవచ్చు. అడ్జస్మెంట్ మెంటాలిటీ అంటే సర్దుబాటు చేసుకునే తత్వం కలిగి ఉంటే సమస్యలకు తావేలేదు. ఆయా పరిస్థితులకు, సంఘటనలకు, విషయాలకు అనుగుణంగా కాస్త ఓపికతో ఆలోచిస్తూ సర్దుకుపోవడమే గొప్ప విషయం. ఉదా:- కోవిడ్ కాలంలో.... లాక్ డౌన్ సమయంలో ఉన్న వాటితో సర్దుకుపోయిన వారు క్షేమంగా ఉన్నారు. సర్దుకు పోలేక బయటకు వెళ్లి ఇబ్బందులకు గురైనవారు కోకొల్లలు. పరిస్థితులకు అనుగుణంగా ఓపికతో, నెమ్మదిగా అణుకువగా స్పందించడమే సర్దుబాటు లక్షణం. ఇది చక్కటి గుణం. మరో ఉదాహరణ, నేనొక ఆఫీసర్ని, అర్జెంటుగా మీటింగ్ కై హైదరాబాద్ వెళ్లాలి. చివరి బస్సు అదే లాస్ట్, చివరి సీటే మిగిలింది. దానికి అనుగుణంగా సర్దుబాటు తత్వంతో, ఓపికతో ప్రయాణం చేస్తే ఇబ్బందులు ఏవి ఉండవు. లేనిచో ఆ మీటింగ్ మిస్సయి, మెమోలు తప్పవు కదా! ఆయా పరిస్థితులకు అణుగుణంగా సర్దుబాటు ధోరణిని అలవర్చుకోవాలి. ఇది అందరికీ ఆపాదిస్తుంది. ముఖ్యంగా నూతనంగా పెళ్లయిన యువత ఏవో ఊహించుకొని తదుపరి ఆయా స్థితిగతులు గమనించబడకపోవడంతో సర్దుకు పోలేక సమస్యల పాలవుతుంటారు. అదే సర్దుబాటు తత్వంతో ఓపికతో ప్రవర్తిస్తే సమస్యలకు, ఆందోళనకు తావే ఉండదు కదా! కావున మంచివారు సర్దుబాటు తత్వాన్ని కలిగి ఉంటారు. 2) అండర్స్టాండింగ్ (అర్థం చేసుకోవడం), అనువుగా చేసుకోవడం, చక్కటి మనస్సుతో గ్రహించి మసులుకోవడం, తెలివితో, బుద్ధితో ప్రవర్తించడం, విషయాలను, పరిస్థితులను, సంఘటనలను అర్థం చేసుకుంటూ దానికి అణుకువగా ప్రవర్తించడమే. మనం ఊహించుకునే పరిస్థితులు గమనించబడక వేరే రీతుల్లో పరిస్థితులు ఉంటే గనక కాస్త నిదానంగా, ఓపికతో పరిస్థితులను అర్థం చేసుకుంటూ తెలివితో ప్రవర్తించడమే, ఇదే విజ్ఞుల లక్షణం. మంచివారికి అంటే విజ్ఞులకు అర్థం చేసుకునే విశాల హృదయం ఉంటుంది. అందుకు అణుగుణంగా ప్రవర్తిస్తూ మంచివారిగ గుర్తింపు సాధిస్తుంటారు. 3)లవ్ (ప్రేమ). ఈ రెండక్షరాల పదం అంటే యువతకు క్రేజ్. ఎంతో ఇష్టం .ఆకర్షించే వయస్సులో గమనించబడే ప్రేమ వేరు, ఆత్మీయతతో గల ప్రేమ వేరు. ప్రేమ అనే పదం రెండు అక్షరాలే కాని దాని పనితీరు మాత్రం అమోఘం. వాస్తవానికి నిజమైన ప్రేమ దేనిని ఆశించదు. నిస్వార్థమైనది. ప్రేమ అనునది ఆత్మీయతతో ఉండాలి. పరిశుద్ధంగా ఉండాలి. నిజమైన ప్రేమ విశ్వాసమును చూపుతుంది. అతి పరిశుద్ధంగా ఉంటుంది. అన్నింటినీ సహిస్తుంది. అన్నింటినీ ఓర్చుకుంటుంది. స్వచ్ఛమైన ప్రేమ అసలు దేనినీ ఆశించదు. సదా మంచినే కోరుతుంది. నిజమైన ప్రేమలో లోకేచ్ఛలు గమనించబడవు. నిజమైన ప్రేమలో ఒకరిపై ఒకరు అన్యోన్యతతో ఉండడంతో సమస్యలు ఉత్పన్నం కావు. యదార్థమైన ప్రేమకు ఖచ్చితమైన ఉదాహరణ మదర్ థేరిస్సా చూపిన ప్రేమనే. యదార్థమైన ప్రేమ పూర్వక విలువలు%శీ%టే చెడుకు తావే ఉండదు. నిజమైన ప్రేమ అన్నింటినీ ఓర్చుకుంటుంది. సహిస్తుంది. చివరకు అన్నింటినీ జయిస్తుంది కూడా! 4) ఎంపథి- దీన్నే తథనుభూతి, అనుభూతి శక్తిగా చెప్పవచ్చు. ఒక్క వాక్యంలో చెప్పాలంటే "పరకాయ ప్రవేశం" అనవచ్చు. ఏవేని సంఘటనల్లో, పరిస్థితుల్లో, ఆ పొజిషన్లో నేనుంటే? ఎలా? అనే ప్రశ్నకు తదుపరి జవాబులను సూచించే తత్వమే ఈ ఎంపథి. ఎదుటివారి స్థానంలో మనల్ని ఊహించుకుంటూ తదనుగుణంగా విజ్ఞతతో ప్రవర్తించడమే ఎంపథి. ఇదీ కూడా మంచివారి లక్షణం.

5) సింపథి దీనినే సానుభూతి, దయ, జాలి, కరుణ, కనికరం, ఆర్ధహృదయం గా చెప్పవచ్చు. ఇతరుల దుఃఖాలలో పాలుపంచుకోవడమే సింపథి యొక్క మొదటి లక్షణం. మహా గొప్పగుణం కూడా! జాలి, దయ, కరుణ, కనికరం ఇవన్నీ ఒకే అర్థాన్ని కలిగి ఉన్నా వాటిని విశ్లేషిస్తే మరింత విశిష్టతను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, జాలి అంటే ఆయా పరిస్థితులపై, ఆయా విషయాలపై అప్పటికప్పుడు స్పందించే గుణమే జాలి. ఇదే జాలితో ఉండే స్థితి కొనసాగించబడితే తర్వాత దయగల మనస్సు ఉద్భవిస్తుంది. ఈ దయతో ఉండే మనసే కొనసాగించబడితే తదుపరి కార్యరూపం దాల్చుతూ కరుణగ ప్రతిబింబిస్తుంది. కరుణ, కనికరం ఈలాంటి గొప్ప సుగుణాలు ఆర్ధహృదయాల స్వంతం. వారే మహాత్ములు.ఉదాహరణకు ఒక బీదవాడిని చూస్తే వెంటనే ఏదో సహాయం చేయాలనే గుణం జాలికి చిహ్నం. తదుపరి ఆ బీదరికం కారణం తెలుసుకునే ప్రయత్నం చేయడం దయగల హృదయానికి ప్రతీక. ఆపై బీదరికము నకు కారణాలను అన్వేషిస్తూ దానిని అధిగమించేందుకు సంకల్పించే కార్యచరణే కరుణకు ప్రతీక,, ఇదీ మంచివారి గుణం. మహాత్ముల లక్షణం. ఈ మేరకు మంచి లక్షణాలు గల వ్యక్తిగా, ఉన్నత వ్యక్తిత్వం గలవారుగా ఉండాలంటే విధిగా మంచి గుణాలను కలిగి ఉంటూ అదే రీతుల్లో ప్రవర్తించాలి. మంచి గుణాలతో విశిష్టమైన లక్షణాలతో చక్కని నీలమణి వలె ప్రకాశిస్తూ ఇతరులకు మార్గదర్శిగా ఉండటమే మంచివారి మరియు మహాత్ముల లక్షణం. ఈలాంటి మహాత్ముల కోసమే సృష్టి ఇంకా ఇంకా కొనసాగించ బడుతోంది. ఈలాంటి విశిష్ట గుణాలున్న మహాత్ములందరికీ హృదయపూర్వక వందనములు.

**డాక్టర్ ప్రభు దయాల్**
**పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యాకళాశాల, ఐటిడిఏ భద్రాచలం**
**మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్**
**జీవిత సభ్యుడు, ఐఏటీఈ.**

# నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు





**చర్చ పెద్దపల్లి (నవంబర్ 01).** హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం లో పాల్గొని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు అబద్దాలు చెప్పి, అధికారం వచ్చాక మేము బీసీ రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాము. కేంద్రం లో ఉన్న %దీజ్రీ% ప్రభుత్వం ఒప్పుకోవడం లేదని 22 నెలల నుండి అబద్దాల తో కాలయాపన చేస్తున్నారని ఏద్దెవా చేశారు. ఇప్పటికైన అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చక పోతె రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కనుమరుగవ్వడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమం లోపుట్ట మధుతో పాటు బీసీ నాయకులు రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ పాల్గొన్నారు.


# రోడ్లపై గుంతలు ఆపై రాత్రివేళ అంధకారం


## - ప్రమాదాల బారిన వాహనదారులు














**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలోని రాష్ట్ర, జాతీయ రహదారులు రాత్రివేళలలో ప్రమాదాల మార్గాలుగా మారాయి. రోడ్లు గుంతలమయమైపోవడం, వీధి లైట్లు పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ జిల్లా కలెక్టర్ కార్యాలయం రోడ్డులోని ఇల్లందు క్రాస్ రోడ్, నవభారత్, కొత్తగూడెం %-% లక్ష్మీదేవిపల్లి, పాలకేంద్రం, సింగరేణి ఇల్లందు గెస్ట్‌హౌస్ సమీప ప్రాంతాల్లో చీకటే రాజ్యమేలుతోంది. కొన్నిచోట్ల లైట్లు వెలుగుతుంటే, మరికొన్నిచోట్ల పూర్తిగా అంధకారం ఉండడం వల్ల తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ట్రాఫిక్ నిబంధనల పేరుతో చలాన్లు వేస్తున్న అధికారులు రహదారి పరిస్థితులు పట్టించుకోవడం లేదని, రోడ్ టాక్స్ వసూలు చేసేవారు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార ని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో విజయవాడ జాతీయ రహదారి రామవరం సమీపంలో నడిరోడ్డుపై పశువులు పడుకోవడం వలన వాహనదారులు గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నారు.ఇటీవలే ఏర్పాటు చేసిన వీధిలైట్లు కొద్ది రోజుల్లోనే పనిచేయకపోవడంతో ప్రజలు "ఇవి నాసిక రకమ లైట్లా..? లేక నాణ్యత లోపమా?" అని ప్రశ్నిస్తున్నారు. నవభారత్ సమీపంలోని ధాబాలకు రాత్రి వేళల్లో వెళ్లాలంటే చుట్టూ చిమ్మ చీకటిగా ఉండడంతో భయానకంగా మారిందని స్థానికులు అంటున్నారు. ఓ వైపు బొగ్గు టిప్పర్లు, మరోవైపు యాష్ టాంకర్లు భారీ వేగంతో వెళ్లడం వలన రాత్రి రోడ్డు ప్రయాణం భయభ్రాంతులకు గురి చేస్తోంది. రాష్ట్ర, జాతీయ రహదారులపై వీధిలైట్లు నిరంతరం వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం

## - పిడిఎస్‌యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అమర్లపూడి శరత్






**చర్చ, సత్తుపల్లి:**దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా శాస్త్రీయ ధృక్పదాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను ఉధృతం చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. శనివారం పిడిఎస్‌యు సత్తుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో జిల్లా నాయకులు షిలార్ పాషా అధ్యక్షతన కళాశాల 23వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శరత్ రాష్ట్ర మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం స్థాపన కోసం పోరాడుతూ అమరులైన వీరుల ప్రాణత్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. విప్లవకారులు మరణించినప్పటికీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటాల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని తెలిపారు. 78 సంవత్సరాల భారత పార్లమెంటరీ పాలన ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేక పోయిందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అరికట్టలేక పోయారని, ప్రజలకు కనీసం అంతరాలు లేని ఉచిత విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ దళిత, గిరిజన, బడుగు, బలహీన పేద వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల మాటేమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు కాలేజీ నాయకులు మనీషా, హసీనా, మానస, పల్లవి, మాధురి, అలేఖ్య, శ్రీలేఖ పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గోడౌన్‌ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి పంపరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్‌కు సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి డి. మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు ఉన్నారు.

## ఇంగ్లీష్ మీడియం స్కూల్, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే







**చర్చ, మణుగూరు:**మండలం పరిధిలోని లంక మల్లారం గ్రామంలోగల ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం), అంగన్వాడి కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి నైపుణ్యాన్ని పరీక్షించారు. కుశల ప్రశ్నలే కాకుండా సబ్జెక్ట్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి, విద్యార్థుల చదువు బాగుందని, ఇంకా మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. స్టోర్ రూమ్‌లో గోధుమ పిండి, ఇతర ప్యాకెట్లు తెరిచి ఉండడాన్ని గమనించిన వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజు వారీ దినచర్య గురించి ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన ఏఐటియుసి నాయకులు




**చర్చ: సింగరేణి కొత్తగూడెం:**సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయసీ నాయకులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావును ఆయన క్యాంప్ కార్యాలయంలో శనివారం కలిసి కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ప్రధానంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా వికె కోల్ మైన్‌లో బొగ్గు వెలికితీత సింగరేణి కార్మికులుచే చేయించాలని, లేనిపక్షంలో సమస్య పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అదేవిధంగా మెడికల్ ఇన్వాలిడిషన్ అయిన వారి వారసులకు ఉద్యోగం కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నారని చెప్పగా, వెంటనే స్పందించిన కూనంనేని సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరాం నాయక్‌కి ఫోన్‌చేసి సమస్యను వివరించివెంటనే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ డిపెండెంట్ నియామకాలు సమస్యను పరిష్కరిస్తానని, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరలోనే నియామకపత్రాలు ఇస్తానని చెప్పినట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ.వీరాస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,ఆఫీస్ బేరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, శేషగిరిరావు, పిట్ కార్యదర్శులు హుమాయూన్, మధుకృష్ణ, కమల్, ఏంఆర్‌కే ప్రసాద్, సీనియర్ నాయకులు మెంగెన్ రవి, కోటి, బండారి మల్లయ్య, ఓంప్రకాష్, రమేష్, మెడికల్ ఇన్వాలిడేషన్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**చర్చ :- కరీంనగర్ నవంబర్ 1, 2025 :**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి , క్యాటగిరి లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ సైన్స్‌పై న్యాయవాదులకు అవగాహన తప్పనిసరి

**- జిల్లా న్యాయమూర్తి వసంత్ పాటిల్**




**చర్చ, కొత్తగూడెం లీగల్:**కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని, న్యాయవాదులు దీనిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి వసంత్ పాటిల్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) ఆధ్వర్యంలో 'కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రో బ్లాక్ డైరెక్టర్ ఎర్రగోళ్ల మోహన్ మాట్లాడుతూ భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ. నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు. న్యాయవాదులు ఈరంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రఫీ టెస్ట్, ఫింగర్ ప్రింట్ అనాలసిస్, నార్కో అనాలిసిస్, హ్యాండ్ రైటింగ్ అనాలసిస్, సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా హాజరైన అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, న్యాయమూర్తులు ఎం. రాజేందర్, కె.కిరణ్‌కుమార్, కె.కవిత కె.సాయిశ్రీ, సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజమల్లు తదితరులు ప్రసంగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐఎల్‌పీఏ జిల్లా కన్వీనర్లు జే.గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, జే.శివరామ్ ప్రసాద్, విజయ్ భాస్కర్ రెడ్డి, పి.నాగేశ్వరరావు, గంట వీరభద్రం, కిలారు పురుషోత్తం, గాజుల రామమూర్తి, బి.చిరంజీవి, నల్లమల ప్రతిభ, లక్ష్మీ సరిత, కాసాని రమేశ్, షహనాజ్ పర్వీన్, అడపాల మహాలక్ష్మి, యెర్రా కామేష్, సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, అంబటి రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్, వడ్లకొండ హరిప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి, దారావత్ రాధాకృష్ణ, యాస యుగేందర్ పాల్గొన్నారు.

## హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు

**- పరికి చెరువు పరిరక్షణ కమిటీ**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 1(చర్చ):**
కుత్బుల్లాపూర్ మండలంలోని జగతగిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి లోని ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చడం జరిగింది, కానీ నేడు మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి ద్రుష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని నేడు జగత్ గిరి గుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి. ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్,సభ్యులు సాయి పంతులు,పవన్,ప్రవీణ్,బాబు,సహాదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కరీంనగర్ తెలంగాణ చౌక్ లో సీఎంరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**- రేవంత్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలి**


**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**





**చర్చ :- కరీంనగర్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశ సైనిక శక్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు ఆందోళన చేపట్టారు. శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం ఓవర్గం ఓట్ల కోసం మన దేశాన్ని మన సైనికులను ఘోరంగా అవమానించారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మైనార్టీలను ప్రసన్నం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారి ఇండియన్ ఆర్మీ పై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. ఆపరేషన్ సింధూర్, ఇండియన్ ఆర్మీ ని అవమానించే రీతిలో మాట్లాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుగ్గిల రమేష్, వసల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్,అనూప్,బండ రమణ రెడ్డి,మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,మైనార్టీ మోర్చా నాయ కులు మహమ్మద్ ముజ్జీబ్,పర్వేజ్, బల్బీర్ యువమోర్చ నాయ కులు మునిగంటి కుమార్ , గుండరపు సంపత్ , ఉప్పరపెల్లి శ్రీనివాస్, సింగ్,ఎర్రోళ్ల ప్రదీప్ కుమార్,హరిప్రసాద్, పదం శివరాజ్,బండారు గాయత్రి,కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి,ఆనంద్, ప్రశాంత్ ,కొత్తపల్లి పట్టణ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్,చాడ ఆనంద్,అనుముల సంపత్,ప్రవీణ్, సాయి,కొడిత్యాల సురేష్, మల్లేష్ మరియు పాల్గొన్నారు..

## అంజన్న హుండీ కి కన్నం వేసిన దొంగలు




**చర్చ ,గోదావరిఖని (నవంబర్ 01).** గోదావరిఖని జీఎం కాలనీలోని సంజీవఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శనివారం తెలవారుజామున ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ గుడికి వచ్చేసరికి హుండీ తాళం పగులగొట్టి ఉండటంతో వెంటనే ఆలయ కమిటీ తెలుపడంతో పోలీసులకు సమాచారం అందిచారు. గత మూడు నెలలుగా హుండీని తెరువలేదని, అందులో దాదాపు 15 వేల రూపాయల మేర ఉండవచ్చని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ పేర్కొన్నారు. చోరి ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.


## జగిత్యాల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చర్చ, జగిత్యాల** జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించేలా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. తెలిపారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి





**చర్చ, సత్తుపల్లి:** పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామం ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతిచెందింది. వివరాలిలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆగి ఉన్న లారీని తప్పించే క్రమంలో వెనుకగా వస్తున్న ట్రాలీ లారీ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో భార్య గుర్రం సంపూర్ణ అక్కడికక్కడే మృతి చెందగా, భర్త పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వి.ఎం బంజర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నిజమైన స్నేహానికి నిదర్శనం




**చర్చ, అశ్వాపురం:** స్నేహితులు కేవలం సుఖ సంతోషాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన పాసికంటి రామచంద్రరావు కుటుంబానికి ఆయన స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో 1989%-%90 సంవత్సరంలో తమతోపాటు 10వ తరగతి చవుకున్న చిన్న నాటి మిత్రుడు రామచంద్ర రావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారు. తమ మిత్రుడిని కోల్పోయిన కుటుంబనికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

## బాలల సదనం నుండి ఇద్దరు బాలికలు అదృశ్యం




**చర్చ, మణుగూరు:** మండల కేంద్రంలోని బాలల సదనం నుండి ఇద్దరు బాలికలు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం సాయంత్రం నుండి ఇద్దరు బాలికలు సదనం నుండి కనిపించకుండా పోయినట్లు అధికారులు మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఈ ఇద్దరు బాలికలు ఇటీవల బాలురతో కలిసి భద్రాచలంలో వివాహం చేసుకునేందుకు ప్రయత్నించారు ఈ విషయంపై సమాచారం అందుకున్న సిడబ్ల్యూసి అధికారులు నలుగురు మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి మణుగూరులోని బాలల సదనానికి తరలించారు. అక్కడే ఉంటున్న బాలికలు ఇద్దరు శు క్రవారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోవడం గమనార్హం.

## నేడు వంగవీటి మోహన రంగ విగ్రహావిష్కరణ



**చర్చ, సత్తుపల్లి:** విజయవాడ మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహన రంగ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు సత్తుపల్లి మున్నూరు కాపు కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా విగ్రహాల సమూహం వద్ద వంగవీటి మోహన రంగ 7 అడుగుల కాంస్య విగ్రహాన్ని రంగా తనయుడు వంగవీటి రాధ ఆవిష్కరించ నున్నట్లు నిర్వాహకులు చెప్పారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. విగ్రహావిష్కరణకు ముందు పట్టణంలో భారీ కార్, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తామని, అనంతరం మున్నూరుకాపు వనసమారాధన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంగిశెట్టి చంటి, కాలినేని సాయి, తోట గణేష్ బాబు, పెద్దిరెడ్డి పురుషోత్తం, నల్లాకుల సూరిబాబు, బత్తుల రాంబాబు, కురిసేట్టి హరి, మూలగుండ్ల అప్పారావు తదితరులు తెలిపారు.

# అంతర్గం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్

**చర్చ :- గోదావరి ఖని. పెద్దపల్లి** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాఅంతర్గం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థి తులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమి షనర్ అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడం జరిగింది.





# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**- స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది భాద్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజీపడదగిన కేసులలో ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులను ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ నందు పరిష్కరమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల



చుట్టూ తిరగడం కన్నా రాజీ పడటమే ఉత్తమమని కక్షిదారులకు వివరిస్తూ అట్టి కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లాలని తెలిపారు. క్రిమినల్ కేసుల్లోని నిందితులకు కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ఏ విధమైన చర్యలు చేపట్టాలో ఉన్నతాధికారుల సలహాలతో ముందుకెళ్లాలని అన్నారు. భాదితులకు న్యాయం




చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. కేసుల పరిష్కారం విషయాలలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, సీఐ శ్రీనివాస్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫెడ్‌లో పామాయిల్ పెరిగిన రికవరీ శాతం

**- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**



**చర్చ, అశ్వారావుపేట:** రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా అప్పారావుపేట పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలో రికవరీ ఘననీయంగా పెరిగిందని, రైతుల కృషితోనే 20.01% రికవరీ సాధ్యమైందని ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పామాయిల్ ఉత్పత్తిలో రైతులు సాధిస్తున్న ప్రగతిని కొనియాడారు. అప్పారావుపేట యూనిట్ ద్వారా ఈ సంవత్సరంలో 2.26 లక్షల మెట్రిక్ టన్నుల గెలలు ప్రాసెసింగ్ చేయడం జరిగింధని, యూనిట్ చరిత్రలో ఇది అత్యధిక ప్రాసెసింగ్‌గా నిలుస్తుంద న్నారు. అశ్వారావుపేట యూనిట్‌లో కూడా లక్ష మెట్రిక్ టన్నుల



సహకరిస్తామని, నూతన యంత్రాలు, శిక్షణా శిబిరాలు, పంటల నిర్వహణ పద్ధతులపై మరింత అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇటీవల పామాయిల్ ఆయిల్ రికవరీ 20.01 శాతం నమోదు కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఫలితాన్ని తమ కృషికి ప్రతిఫలంగా భావిస్తున్నామని, ఆయిల్ ఫెడ్ మార్గదర్శకతతో రాబోయే సీజన్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని పలువురు



ప్రోసేసింగ్ చెయ్యడం అనేది రికార్డుగా నమోదు అవుతుం దన్నారు. అప్పారావు పేట ఫ్యాక్టరీలో ఆయిల్ నుండి ఎంఈఈ పౌడర్‌ను తిరిగి మొక్కలకు వినియోగించడం ద్వారా ఉప ఉత్పత్తుల వినియోగ ప్రోత్సాహం జరిగిందన్నారు. ఆయిల్ ఫెడ్ తరపున రైతుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా తమ వంతు



రైతులు చెప్పారు. ఈ సందర్భ ంగా పామాయిల్ రాష్ట్ర రైతు సంఘం నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్‌ను రైతులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. అనంతరం అశ్వారావుపేట, అప్పారా వుపేట రెండు ఫ్యాక్టరీలు ఇంతటి ఘనత సాధించినందుకు రెండు ఫ్యాక్టరీల మేనేజర్లను కూడా సన్మానించారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన జీఎం చింతల శ్రీనివాస్



**చర్చ, సత్తుపల్లి:** ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ నియామకానికి తెరపడింది. సత్తుపల్లి ఏరియాకు జీఎంను నియమిస్తూ సంస్థ చైర్మన్ బలరాం ఉత్తర్వులు జారీ చేయగా శనివారం జీఎంగా నియమితులైన చింతల శ్రీనివాస్ జీఎం కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు గనుల సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం జేవిఆర్ ఓసి లోని అమ్మవారి ఆలయాన్ని జీఎం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాను అధికారులు, కార్మికుల సమిష్టి కృషితో శ్రమించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. యూనియన్ నాయకుల అభ్యర్థనలు స్వీకరించి కార్మికుల ప్రయోజనాలను నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, ఎస్.ఓ.ఎం బి.రాజేశ్వరరావు, జే.వి.యర్ ఓసిపీ శ్రీనివాస్, మేనేజర్ ఆపరేషన్ కళ్యాణ్ రామ్, సి.హెచ్.పి ఇన్చార్జి సోమశేఖర్, కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ, జే.వి.ఆర్ ఓసి సంక్షేమ అధికారి దేవదాసు, కిష్టారం ఓసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్, ఎం.డి రజాక్, తీగల క్రాంతి, నరసింహారావు, అధికారులు, కార్మికులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# నిర్ణీత నమూనాలో తుఫాన్ నష్ట అంచనా నివేదిక సమర్పించాలి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

**-పంట నష్టం అంచనాలను తయారు చేయాలి**



చర్చ :- కరీంనగర్ మొంథా తుఫాన్ నష్టం అంచనాల నివేదికలు తయారీపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్ణీత నమూనాలో తుఫాను నష్టం అంచనా నివేదికల సమర్పించాలని ఆదేశించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని అన్నారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని ఆదేశించారు.

# చేతిపంపు ప్రారంభం



చర్చ, వైరా:మండల పరిధిలోని గరికపాడు గ్రామంలో యావే సమాజ ప్రార్థన మందిరం వద్ద శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతి పంపును జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద ప్రజలకు గ్రేస్ సంస్థ చేస్తున్న సేవలు మరువలేని అన్నారు. అనంతరం గ్రామస్తులు జీసస్ సంస్థ అధినేత బిషప్ జాకబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు బాబురావు, సురేష్, సులేమాన్, సంస్థ సిబ్బంది ఎర్నెస్ట్ పాల్, జాన్, సతీష్, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో స్మశానవాటిక శుభ్రం

**- అధికారుల స్పందన లేక విసిగిపోయిన పాసి కులస్తులు**







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఇల్లందులో ప్రజల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో స్థానికులు స్వయంగా ముందుకొచ్చారు. సొంత డబ్బులు పెట్టి అక్కడ ఉన్న స్మశాన వాటికను శుభ్రం చేయించారు. వందేళ్ల చరిత్ర గల సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో ఉత్తర భారతీయులైన పాసి, కోరి, లోధ్, పరదేశీ కులాలకు చెందిన కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్నాయి. అయితే ఇక్కడ స్మశానవాటిక సదుపాయం లేకపోవడంతో మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎవరో వస్తారని... ఏదో చేస్తారని వేచి చూసిన ప్రజలు ఇక నిశ్చలంగా ఉండలేకపోయారు. శనివారం పాసి కుల సంఘం ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ కాలనీలో 11, 12, 13, 14, 15 వార్డులలో ఉన్న కులస్తులు సొంత ఖర్చుతో కొత్తకాలనీ సమీపంలోని స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ వైకుంఠధామం, స్నానగదులు, బోరింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 30వ తేదీన 'చచ్చినా... చావేనా..!?' అనే శీర్షికతో 'చర్చ' దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లుగా సమాచారం. వర్షంలో అంతక్రియలు చేయాల్సిన దుస్థితి నెలకుందంటూ పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశాన వాటికను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో రాంలాల్, ఆనంద్ పాసి, బిందలాల్, శివ లాల్, పవన్ కుమార్ పాసి, కిషన్ లాల్ పాసి, దద్దు పాసి, ప్రేమ్ లాల్ పాసి, ఠాగూర్ పాసి, రాందాస్ పాసి తదితరులు పాల్గొన్నారు.

**- బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ.. సౌకర్యాల కల్పనపై లేదా..?**

బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాల కల్పనపై లేదా అంటూ సింగరేణి అధికారుల తీరుపై స్థానికులు భగ్గుమంటున్నారు. గతంలో ఓపెన్‌కాస్ట్ ఏర్పాటుతో ఇల్లందు నివాసులను ఆర్ అండ్ ఆర్ కాలనీలో స్థలాలు కేటాయించిన సింగరేణి యాజమాన్యం, స్మశానవాటిక ఏర్పాటులో మాత్రం విఫలమైందని ఆరోపిస్తున్నారు. సింగరేణి కాలపరిమితి ముగిసిపోతున్నా తమకు స్మశానవాటిక లేదని, చనిపోయిన వారిని దహనం చేయడానికి స్థలం కోసం తిరగాల్సి వస్తోంది స్థానికులు వాపోతున్నారు. ఒకవైపు ఇందిరమ్మ ఇల్లులు,ఖాళీ స్థలంలో ఉన్న స్మశానవాటిక, చెత్త డంపింగ్ యార్డు కాలగర్భంలో కలిసిపోయాయి. ఏదైనా పండుగలు వస్తే వారి సమాధి వద్దకు వచ్చి నివాళులర్పించలేని పరిస్థితి ఉంది. స్మశానవాటిక అభివృద్ధి బాధ్యత సింగరేణికి లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# అక్టోబర్ లో 90 శాతం బొగ్గు ఉత్పత్తి

## - జి.యం .డి.లలిత్ కుమార్



చర్చ గోదావరిఖని (నవంబర్01). సింగరేణి సంస్థ రామగుడం ఏరియా వన్ అక్టోబర్ నెలలో 90 శాతం ఉత్పత్తి సాధించినట్లు జి.యం .డి.లలిత్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యోగులు, అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పని చేసి 90 శాతం ఉత్పత్తి సాదించినందున వారిని జిఎం అభినందించారు. అదే విధంగా అక్టోబర్ నెలలో సంస్థ నిర్దేశించిన లక్ష్యానికి గాను 91 శాతం ఉత్పత్తి సాధించనట్లు వెల్లడించారు.ఈ నెల 5 వ తేదిన మెడికల్ క్యాంప్ గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో హైదరాబాద్ కు చెందిన ఓమెగా హాస్పిటల్ వైద్యులచే మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలకి సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్ రానున్నారని ఆర్జీ వన్ ఏరియాలో పనిచేయుచున్న అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్‌బిఇ, సిపిఆర్ఎంఎస్‌బిఎన్ ఇ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత మెడికల్ క్యాంప్ ను వినియోగించుకోవాలని కోరారు.ఆర్జీ వన్ ఏరియా లో ఇప్పటి వరకు 1912 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ కాగా 1648 మ ందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించినట్లు తెలిపారు. మొత్తం 1807 మందికి లబ్ధి చేకూరినట్లు జి.యం పేర్కొన్నారు.ఆర్జీవన్ ఏరియాలో స్వంత ఇంటి నిర్మాణం కొరకు రూ. 10 లక్షల రుణం తీసుకున్న 669 మంది ఉద్యోగులకు రూ. 3,17,50,820/- (మూడు కోట్ల పదిహేడు లక్షలయాభైవేల రూపాయల) వడ్డీని కంపనీ చెల్లించినట్లు జి.యం .డి లలిత్ కుమార్ తెలిపారు.

# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి ప్రణవ్

**- అభివృద్ధే పరమావధిగా కాంగ్రెస్,బోగస్ మాటలతో బీఆర్ఎస్ ప్రచారం.**

**- జూబ్లీహిల్స్ వేదికగా హుజూరాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్న కౌశిక్ రెడ్డి.**

**- కౌశిక్ రెడ్డి రీల్స్ చేయడం ఆపి,రియల్ లోకి రావాలని ప్రణవ్ హితవు**





చర్చ :- కరీంనగర్

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా హుజూరాబాద్ నియోజవర్గ పరువు తీస్తున్నాడని,జూబ్లీహిల్స్ లో దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ సంబంధించిన వ్యక్తులతో చిట్ చాట్ కార్యక్రమం పెట్టి,లేని వ్యక్తులను జూబ్లీహిల్స్ లో ఉన్నట్టుగా బోగస్ ప్రచారాలు చేస్తున్నాడని,ప్రచారం చేయాలి కానీ మరి రాజకీయాల్లో ఇంత దిగజారుడు రాజకీయం పనికిరాదని,జూబ్లీహిల్స్ లో యువత నవీన్ యాదవ్ కు మద్దతు ప్రకటిస్తూ ఆయన సోషల్ మీడియానే చెప్తుందని ఇది చూసైన కౌశిక్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు.హుజురాబాద్ వేదికగా చస్తా అని బ్లాక్ మెయిల్ రాజకీయాలు జూబ్లీహిల్స్ లో పని చేయవు అని,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# ఏఐలకే తోపు ఏజెంటిక్ ఏఐ కృత్రిమ మేధ రంగంలో అడ్వాన్స్‌డ్ వెర్షన్



చాట్‌జీపీటీ, గ్రోక్ ఏఐలను తలదన్నే ఫీచర్లుమానవ ప్రమేయం లేకపోయినా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యంఆర్థిక సేవలు, హెల్త్‌కేర్ రంగాల్లో ఇప్పటికే విరివిగా ఉపయోగం

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ(%ూ×%)ది కీలక స్థానం. ఏఐ ప్రవేశంతో ఐటీ, ఐటీఈఎస్, బ్యాంకింగ్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకొంటున్నాయి. ఏఐతో ఉద్యోగాల కోత ఉందన్న విషయాన్ని పక్కనబెడితే, దాని ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలు చాలా ఎక్కువే. ఏఐ రంగంలో ఇప్పటికే చాట్‌జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్‌సీక్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మంచి ఆదరణను చూరగొన్నాయి. అయితే, వీటిని తలదన్నే ఫీచర్లతో ఏఐకి అడ్వాన్స్‌డ్ వెర్షన్‌గా 'ఏజెంటిక్ ఏఐ' (వచ్చింది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా వినియోగించుకొనే ఈ అడ్వాన్స్‌డ్ ఏఐ.. సొంతంగా నిర్ణయాలను వెలువరించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది.ఏమిటీ ఏజెంటిక్ ఏఐ?'ఏజెంటిక్ ఏఐ' అనే పేరు 'ఏజెన్సీ' నుంచి వచ్చింది. ఏజెన్సీలు ఎలాగైతే అప్పగించిన పనులను స్వతంత్రంగా, నిక్కచ్చిగా పూర్తిచేస్తాయో ఈ ఏఐ కూడా అలాగే నిర్వర్తిస్తుంది. మానవ ప్రమేయం అత్యంత తక్కువగా తీసుకొనే ఈ ఏఐ చక్కబెట్టే పనులు 99 శాతం పర్‌ఫెక్షన్‌తో ఉన్నట్టు నిపుణులు చెప్తున్నారు.ఏఐకి.. ఏజెంటిక్ ఏఐకి తేడా ఏమిటీ?మనం ఏదైనా అంశంపై ప్రశ్న అడిగితే, నెట్‌లోని పలు వెబ్‌సైట్లు, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్ (%ూవీ%) వంటి డాటాబేస్‌లను ఆధారంవికీపీడియా తరహాలో అంతకంటే మెరుగైన గ్రోకిపీడియా (%+తీశీనెఅజూవసఋ%)ను డెవలప్ చేస్తున్నట్లు మస్క్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. వికీపీడియా కంటే అతిభారీగా ఉంటుందన్నారు. విశ్వాన్ని అర్థం చేసుకునే లక్ష్యంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికీపీడియా కన్నా చాలా విశ్వసనీయమైన, పారదర్శకమైన, భిన్నమైన, కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రోకిపీడియాను తయారు చేస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఇవాళ దాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇది ప్రారంభమైన కాసేపటికే భారీ ట్రాఫిక్ కారణంగా క్రాష్ అయ్యింది. దీంతో కాసేపటికి సేవల్ని పునరుద్ధరించారు. ఇది వికీపీడియా కంటే కొత్తగా ఏమీ లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గా చేసుకొని సాధారణ ఏఐలు సమాధానాలు ఇస్తాయి. అయితే, ఏజెంటిక్ ఏఐ మాత్రం దీనికి భిన్నంగా పనిచేస్తుంది. ఉదాహరణకు.. ఒక హాస్పిటల్ ఓపీలో 50 మంది రోగులు ఉన్నారని అనుకొంటే? వారి రికార్డులను ఏజెంటిక్ ఏఐలో అప్‌లోడ్ చేసి.. వ్యాధి తీవ్రతను బట్టి రోగులను పంపించాలని ఆదేశాలు ఇస్తే.. ఆ రికార్డులన్నింటినీ అది క్షుణ్ణంగా విశ్లేషిస్తుంది. ఆ తర్వాత వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న రోగులను పంపించడమే కాదు.. వారి ట్రీట్మెంట్‌కు అవసరమైన ఔషధాలను, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఏజెంటిక్ ఏఐ వివరిస్తుంది. అంటే ఒకరకంగా ఇది ఓ ఫ్రెండ్లీ ఏజెంట్‌గా వ్యవహరిస్తుంది.

# పాలకుల నిర్లక్ష్య విధానాలపై విద్యార్థుల భిక్షాటన

**- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం: ఏఐఎస్ఎఫ్**




చర్చ, కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్న నిరసన చేపట్టారు. రోడ్డెక్కి భిక్షాటన చేస్తూ తమ వ్యథను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేస్తుతందని ఆరోపించారు. రూ.8,300 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. గత నాలుగేళ్లుగా ఈ బకాయిలు నిలిచిపోవడంతో విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ పలుమార్లు ఉద్యమించినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని విమర్శించారు. విద్యార్థులు 'మా ఫీజులు మాకు చెల్లించండి' అంటూ రోడ్డెక్కితే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామంటూ బెదిరించడం దుర్మార్గపు చర్య" అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎవరూ కదలిక చూపడం లేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడించడానికి ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని అజిత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్, నాయకులు పవన్, మహేష్, కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల ఫైర్ ప్రజాసమస్యల పై నిర్లక్ష్యం వల్లే పదవి ఊడింది

**- మున్సిపల్ మాజీ చైర్మన్‌పై టీడీపీ నాయకుల ఫైర్**

**కళ్యాణదుర్గం(అనంతపురం):** మున్సిపల్ ఛైర్మన్‌గా ఉండి కూడా తలారి రాజ్‌కుమార్ ప్రజాసమస్య లను నిర్లక్ష్యం చేశారని, దాని ఫలితంగానే పదవి పోయిందని, ఇందులో రాజకీయాలు ఏమీ లేవని.. టీడీపీ పట్టణ అధ్యక్షుడు సర్మస్‌వలీ స్పష్టం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాటాడుతూ. '14 నెలలుగా ప్రజాసమస్యలను గాలికి వదిలేశారు. ఏ రోజూ మున్సిపల్ కార్యాలయానికి రాలేదు. పలుమార్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కౌన్సిల్ సమావేశం నిర్వహించడానికి రిజిస్టర్ పోస్టులు పంపించినా వాటికి స్పందించకుండా మొద్దు నిద్రలో ఉండిపో యారు. పట్టణంలో ప్రజలు తాగునీరు, డ్రైనేజీ తదితర అనేక సమస్యతో ఇబ్బందులు పడుతున్నా.. ఏ మాత్రం పట్టించుకోలేదు. సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ సమావేశం నిర్వహించడానికి కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఆహ్వానించినా ఒక్కసారి కూడా కౌన్సిల్ సమావేశానికి రాకుండా.. అభివృద్ధిని అడ్డుకున్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించే ఎమ్మెల్యే దొరకడం అదృష్టం. కాని మీరు ఆ అభివృద్ధిని అడ్డుకునేలా ప్రవర్తించారు. మీరు చేసిన నిర్లక్ష్యం.. చేసిన తప్పిదాల వల్లే మీ పదవి పోయిందే తప్పా..ఇందులో రాజకీయాలు ఏమీ లేవు.' అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో డీలర్ల మాయాజాలం

**గుంతకల్లు(అనంతపురం):** ప్రతి నెలా కొందరు డీలర్లు బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నారు. గుంతకలు పట్టణంలో 70, మండలంలో 39 రేషన్ షాపులు ఉన్నాయి. దాదాపు 42 వేల కార్డులు ఉన్నాయి. పలు రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు సుమారు ఒకటిన్నర కిలోల బరువున్న డబ్బాను ఉంచి.. తూకం వేసి లబ్ధిదారులకు వేస్తున్నారు. 20 కేజీల బియ్యాన్ని ఒకసారి ఇలా



తూకం వేసి ఇస్తారు. కార్డులకు 35 కేజీల బియ్యం ఇవ్వాల్సి వస్తే.. రెండు సార్లు తూకం వేసి ఇస్తారు. అంటే అప్పుడు మొత్తం మూడు కేజీల బియ్యాన్ని తక్కువగా ఇస్తారు.దీనిపై లబ్ధిదారులు ప్రశ్నిస్తే.. స్టాక్ పాయింట్‌లో వంద కేజీల ప్యాకెట్‌కు తూకం తక్కువ వస్తుందని, ప్రతి నెలా అధికారులకు మామూళ్లు ఇస్తున్నామని.. డీలర్లు దబాయిస్తున్నారు. ఇలా డీలర్లు ప్రతి కార్డు మీద బియ్యాన్ని దోపిడీ చేస్తూ... ప్రతినెలా రూ. లక్షలు దండుకుంటున్నారు. ఇలా వీరు బహిరంగ దోపిడీకి పాల్పడుతున్నా.. రెవెన్యూ, తూనికల శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా.. ఏ మా త్రం చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై ఫిర్యాదు చేస్తేనే తాము స్పందిస్తామని వారు తెగేసి చెబుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు వివరణ కోరేందుకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు.

# తిరుమలలో దర్శనం సరిగ్గా కాలేదని గుడినే కట్టాడు

**శ్రీకాకుళం జిల్లా :** ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. కార్తీక మాసం ఏకాదశి రోజున జరిగిన ఈ ఘటనలో 10 మంది మరణించడం కలకలం రేపింది. ఈ క్రమంలోనే అసలు ఈ ఆలయం చరిత్ర ఏంటి? ఎప్పుడు నిర్మించారు? ఎవరు నిర్మించారనే దానిపై ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.శ్రీకాకుళం జిల్లాకు చెందిన



హరిముకుంద పండా 13 ఏళ్ల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. గోవింద నామాన్ని జపిస్తూ గంటల తరబడి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడి ఎదురుచూశారు. చివరకు ఆలయంలోనికి వెళ్లిన తర్వాత పట్టుమని పది సెకన్ల కూడా స్వామి వారిని తనివితీరా చూడనివ్వలేదు. అక్కడ విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది ఆయన్ను పక్కకు నెట్టేశారు. దీంతో నిరాశగా ఊరికి వెళ్లిపోయాడు. కానీ వేంకటేశ్వర స్వామి దర్శనం అనుకున్నంతగా కాలేదని తీవ్ర నిరాశ చెందాడు. ఈ క్రమంలోనే ఒక ఆలయాన్ని నిర్మించాలని భావించాడు. శ్రీకాకుళం పట్టణం కాశీబుగ్గలో తనకు 100 ఎకరాల భూమి ఉంది. దీంతో ఆ భూమిలో వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని నిర్మించాలని భావించాడు. ఈ క్రమంలోనే 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాడు. తిరుమలలోని శ్రీవారి ఆలయం ఆనంద నిలయానికి ఏమాత్రం తీసిపోని విధంగా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దారు. శ్రీదేవి, భూదేవి అమ్మవారి విగ్రహాలను ఏకశిలతో రూపొందించారు. నవగ్రహాల విగ్రహాలతో పాటు సకల దేవతామూర్తుల విగ్రహాలను ఎక్కడ ఏర్పాటు చేశారు.

# కాశీబుగ్గలో తొక్కిసలాటకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**శ్రీకాకుళం, నవంబరు1 :** కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. ప్రభుత్వం బాధ్యతా రాహిత్యగా వ్యహరిస్తోందని అన్నారు. ఈ తొక్కిసలాటలో అమాయకులపై భక్తులు ప్రాణాలు కోల్పో యారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. వైసీపీ నేతల పై హిందూ వ్యతిరేక ముద్ర వేసే ప్రయత్నం చేసిందని కూటమి ప్రభుత్వంపై భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. తిరుపతి



వైకుంఠ ఏకాదశి తొక్కిసలాట ఘటన, సింహాచలం, కాశీబుగ్గ ఘటనలో నిర్లక్ష్యం ఉందని అన్నారు. భక్తుల తాకిడికి రెయిలింగ్ ఊడిపోయి పలువురు కిందపడటంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఈ మేరకు ప్రధాని తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా ఉదయం 11.30 గంటల సమయంలో తొక్కిసలాట జరిగింది.20 వేల మంది భక్తులు వస్తారని అంచనా ఉన్నప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.దైవ దర్శనానికి ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారని తెలియదా అని వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. ప్రతి ఏటా ఈ రోజున ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారు కదా అని అన్నారు. ముందస్తు సమాచారం ఉన్నా పోలీసులు ఎందుకు భద్రత ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇది పూర్తిగా పాలనా వైఫల్యమని మండిపడ్డారు. ఈ దుర్ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గత అను భవాల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలను కోరారని అన్నారు.

# కాశీబుగ్గ ఘటనపై పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి



**శ్రీకాకుళం, నవంబరు1 :** శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు. మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా ఈ ఘటన జరిగింది. భక్తుల రద్దీతో రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరూ పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసింది: పవన్ కల్యాణ్ కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులని ఆదేశించారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి తమ ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుందని భరోసా కల్పించారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.కాశీబుగ్గ ఘటన బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని మోదీకాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు ప్రధాని. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా.. అలాగే, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు ప్రధాని మోదీ.కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి: అమిత్ షాఅలాగే, కాశీబుగ్గ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అమిత్ షా పేర్కొన్నారు.భక్తుల మరణం అత్యంత విషాదకరం: సీఎం చంద్రబాబుశ్రీకాకుళం కాశీబుగ్గ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని చెప్పుకొచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని మంత్రులని, అధికారులని ఆదేశించారు సీఎం చంద్రబాబు.

# పోలవరం ప్యాకేజ్‌పై మంత్రి కీలక ప్రకటన



**ఏలూరు, నవంబర్ 1:** పోలవరం ప్రాజెక్ట్‌ను ధ్వంసం, విధ్వంసం చేసింది వైసీపీ అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు గుప్పించారు. శనివారం వేలేరుపాడులో పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల ద్రోహి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు మొదటి దశకు లక్షా 99 వేల ఎకరాలు అవసరం ఉందని.. ఇప్పటి వరకు 86, 900 ఎకరాలు సేకరించామని తెలిపారు. ప్రాజెక్టు రెండో దశకు 67,600 ఎకరాలు అవసరం ఉండగా.. ఇప్పటి వరకు 29,700 ఎకరాలు సేకరించినట్లు వెల్లడించారు.సీఎం చంద్రబాబుగా ఉండగా మూడుసార్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అందజేసినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్క రూపాయి కూడా ప్యాకేజ్ ఇవ్వలేదని మండిపడ్డారు. 'మీ డబ్బులు మీకు ఇవ్వడానికి కూడా మానవత్వం లేని వ్యక్తి జగన్' అంటూ మంత్రి దుయ్యబట్టారు. పోలవరం నిర్వాసితుల కోసం కాలనీలు నిర్మించడానికి ఒక్క ఇటుక కూడా ఇవ్వలేదన్నారు. 739 కోట్ల రూపాయలతో 49 కొత్త కాలనీల నిర్మాణానికి టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అయితే కాలనీలు నిర్మించకుండా తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మొద్దు నిద్రపోయారని ఎద్దేవా చేశారు. 17,200 కుటుంబాలకు కొత్తగా జనవరి నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అమలు చేయబోతున్నామని ప్రకటించారు. 2014-2019లో పోలవరం ప్రాజెక్టు కోసం.. కేంద్రం నిధుల కోసం ఎదురు చూడకుండా రాష్ట్ర నిధులతో పనులు చేశామని అన్నారు. 2019లో కేంద్రం నుంచి వచ్చిన రూ.3వేల385 కోట్ల రీ యింబర్స్‌మెంట్ నిధులను జగన్ పక్కదారి పట్టించారని ఆరోపించారు. 2026 డిసెంబర్ నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ అమలును పూర్తి చేస్తామని ప్రకటించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ నిర్వాసితుల సమస్యల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిహారం పంపిణీలో బ్రోకర్లు లేకుండా అవినీతి జరగకుండా అధికారులు నిఘా పెట్టాలి మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు



**అమరావతి, నవంబర్ 1:** విట్ యూనివర్సిటీ కాన్వకేషన్‌లో సుప్రీంకోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి నగరం రైతుల కష్టం, వారి త్యాగంపై నిర్మింపబడుతోందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అతి సుదీర్ఘంగా రాజధాని అమరావతి కోసం ఇక్కడి రైతులు పోరాటం చేశారని తెలిపారు. న్యాయవ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేసి క్రిమినల్ కేసులు పెట్టారని ఈ సందర్భంగా ఎన్వీ రమణ షాకింగ్ కామెంట్స్ చేశారు.'ఏ దేశం చూసినా ఏమున్నది గర్వకారణం' అంటూ మహాకవి శ్రీశ్రీ చెప్పిన కవిత్వాన్ని ఆయన ప్రస్తావించారు. 'కృష్ణా నది నాగరికతలో సామాన్య జీవితం ఎవ్వరిది... అమరావతి నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరు' అంటూ శ్రీశ్రీ కవిత్వాన్ని తనదైన శైలిలో మాజీ సీజేఐ అన్వయించారు. నాటి నిర్ణయాల వల్ల అమరావతి అనేక కష్టాలకు గురైందని తెలిపారు. కష్టకాలంలో విట్ లాంటి యూనివర్సిటీ నిలబడిందన్నారు. చుట్టప్రక్కల గ్రామాల ప్రజల స్కూలింగ్‌కు, ఆసుపత్రులకు విట్ సహకరిస్తుందని చెప్పారు. ఈ ప్రాంతం మొత్తం తనకు తెలుసని. అప్పట్లో ఎమర్జన్సీ సమయంలో కృష్ణానదిలో ఉన్న దిబ్బలపై రహస్య సమావేశాలు పెట్టుకున్నామంటూ ఆనాటి సంఘటనలను ఎన్వీ రమణ గుర్తుచేసుకున్నారు. కాగా విట్ ఏపీ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్ రాజీవ్ వర్మ గౌరవ అతిథిగా, విట్ వ్యవస్థాపకులు, కులపతి జి విశ్వనాథన్ హాజరయ్యారు. స్నాతకోత్సవం సందర్భంగా చాన్సిలర్ విశ్వనాథన్, చీఫ్ గెస్ట్ ఎన్వీ రమణ.. విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు.

# కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ




**శ్రీకాకుళం, నవంబరు1 :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం లో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు. మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, కాశీబుగ్గ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో హోంమంత్రి మాట్లాడారు. ఈ ఘటనపై ఎస్పీ, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు హోంమంత్రి. ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు హోంమంత్రి అనిత.శ్రీకాకుళంలో జరిగిన ఘటన చాలా దురదృష్టమని చెప్పుకొచ్చారు. అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం నాలుగు నెలల క్రితమే ఆలయం తెరిచారని తెలిపారు. శనివారం ఏకాదశి కావడం వల్ల మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో గుడికి వచ్చారని వెల్లడించారు. వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు వెళ్లే సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. మొదటి అంతస్తులో స్వామి వారి ఆలయం ఉంటుందని చెప్పుకొచ్చారు. మెట్లు ఎక్కే సమయంలో రైలింగ్ విరిగిపడి ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. రైలింగ్‌తో పాటు భక్తులు పడిపోవడంతో ఇంతమంది చనిపోయారని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు హోంమంత్రి అనిత.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకేసారి 15 వందల మంది వచ్చేసరికి తోపులాట జరిగిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైనప్పటికీ ఇది చాలా విషాదకర ఘటన అని తెలిపారు. భక్తులు ఎవరూ కూడా ఆందోళనకి గురి కావొద్దని ధైర్యం చెప్పారు. ఫైర్, పోలీస్ శాఖల అధికారులు తక్షణం సహాయ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢమైన సానుభూతి వ్యక్తం చేశారు. సింహాచలం, తిరుపతి ఘటనల తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. పర్వదినాల సమయంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# అద్భుతంగా పనిచేశామని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా



**అమరావతి :** రాష్ట్రంలో మొంథా తుపానుప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొందని , అధికారులంతా అద్భుతంగా పనిచేశారని చంద్రబాబుచెప్పుకోవడం సిగ్గుగా లేదా అని వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు.18 నెలల కూటమి పాలనలో సుమారు 16 సార్లు ప్రతికూల వాతావరణం, వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌ఫుట్ సబ్సిడీ బకాయి పెట్టారని, ఒక్క పైసా కూడా పంట నష్ట పరిహారం కింద ఇవ్వలేదని ఆరోపించారు. తుపాను పరిస్థితులను గొప్పగా మేనేజ్‌మెంట్ చేశానంటూ గొప్పలు చెప్పుకోవడం చూస్తుంటే అవన్నీ పిట్టలదొర మాటల్లా ఉన్నాయని దుయ్యబట్టారు.గతంలో వైసీపీ హయాంలో అందరికీ ఇ- క్రాప్, ఉచిత పంటల బీమా జరిగి ఉంటే విపత్తు సమయంలో ఎంతో భరోసా ఉండేదని ట్విటర్లో పేర్కొన్నారు. రైతులకు శ్రీరామ రక్షగా, భద్రతగా నిలిచే ఉచిత పంట బీమా పథకాన్ని రద్దు చేయడం, బెటర్ మేనేజ్‌మెంట్ అవుతుందా అంటూ నిలదీశారు.మొంథా తుపాను కారణంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని, పంటల బీమాలేని రైతులకు దిక్కెవరని ప్రశ్నించారు.తుపాను పరిస్థితులను గొప్పగా మేనేజ్ చేసి ఉంటే 8 మంది ఎందుకు చనిపోయారని ప్రశ్నించారు. ఇంత దారుణమైన ప్లానింగ్ వల్ల చనిపోయినా మీలో ఏ కోశానా మంచి చేయాలన్న ఉద్దేశం కనబడదని, అన్నీ అబద్ధాలే, అన్నీలేని గొప్పలు చెప్పుకోవడమేనని ఆరోపించారు.

# ఇతర పార్టీలతో పొత్తులు ఉండవు: ప్రశాంత్ కిశోర్



**బిహార్:** బిహార్‌లో తాము ఇప్పటివరకూ ఏ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదని వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ చెప్పారు. ఎన్నికల తరువాత కూడా ఎలాంటి పొత్తులూ ఉండవని తేల్చి చెప్పారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో నేడు ప్రశాంత్ కిశోర్ ఈ కామెంట్స్ చేశారు .ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుంటుందనే విషయంలో కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు తమను గుర్తిస్తున్నారని అన్నారు. అయితే, రాజకీయ పార్టీల తీరుతెన్నుల కారణంగా నిరాశలో ఉన్న ప్రజలు తమపై విశ్వాసంతో ముందడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో తాము 150 సీట్లకు పైగా గెలవొచ్చని లేకపోతే 10 సీట్ల లోపునకు పరిమితం కావొచ్చని అంచనా వేశారుఎన్నికల తరువాత కింగ్ మేకర్‌గా అవతరిస్తారా? అన్న ప్రశ్నకు ప్రశాంత్ కిశోర్ స్పందించారు. 'ఇలాంటి రాజకీయాలు మేము చేయము. ప్రజలు మాకు స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోతే మేము ఎప్పటిలాగే ప్రజా సేవ చేస్తూ కొనసాగుతాము. కావాలంటే ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా చెబుతా.. ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత మాకు ఎవరితోనూ పొత్తులు ఉండవు. స్పష్టమైన మెజారిటీ లేని సమయంలో పార్టీ నుంచి నేతలు మారే అవకాశం ఉంది. దీన్ని నేను అడ్డుకోలేను. డబ్బుపై ఆశ, సీబీఐ అంటే భయంతో ఇలాంటి పరిణామాలు జరుగుతాయి' అని అన్నారు' ఉదాహరణకు ఈసారి ఎన్నికల్లో 30 మంది జన సురాజ్ అభ్యర్థులు గెలుస్తారనుకుందాం. వీళ్లు ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారితే నా మాట వింటారా. నేతలు మా పార్టీని వీడతారా అని మిమ్మల్ని మీరు అడుగుతున్నారు. ఎన్డీయేకు మెజారిటీ తగ్గితే మా ఎమ్మెల్యేపై ఎలాంటి ఒత్తిళ్లా తీసుకురాబోమని అమిత్ షాతో లిఖిత పూర్వకంగా రాయించుకుని రండి' అంటూ ప్రశాంత్ కిశోర్ పరోక్షంగా బీజేపీని టార్గెట్ చేశారు. 2013లో అర్వింద్ కేజ్రీవాల్ విజయానికి తన పంథాను పోల్చకూడదని కూడా అన్నారు. తామిద్దరం భిన్నమైన వ్యక్తులమని చెప్పారు.

# 'ప్రజల కోసమే పనిచేశా- కుటుంబం కోసం ఏమీ చేయలేదు




**బిహార్:** ఒకప్పుడు బిహారీ అని పిలిపించుకోవడం అవమానకరంగా భావించేవారని, ప్రస్తుతం బిహారీ అనే పదం ఓ గౌరవమని ఆ రాష్ట్ర సీఎం నీతీశ్ కుమార్ అన్నారు. 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి విభేదాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసినట్టు చెప్పారు. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం నీతీశ్ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. గతంలో బిహార్‌లో శాంతిభద్రతలు చాలా దారుణంగా ఉండేవని నీతీశ్ చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాటిని మెరుగుపరిచినట్లు తెలిపారు. దీంతోపాటు యువతకు విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచామన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్- ఆర్జేడీలపై నీతీశ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆ కూటమి అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు సాధికారత కల్పించి, స్వతంత్రులను చేశామన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజల కోసమే పనిచేశానని, కుటుంబం కోసం ఏమీ చేయలేదని పేర్కొన్నారు. బిహార్ అభివృద్ధి కేవలం ఎన్డీయేతోనే సాధ్యమని నీతీశ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిహార్ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ఉండటం వల్లే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిహార్ అభివృద్ధి ఎన్డీయే అధికారంలో ఉంటేనే అవుతుందన్న ఆయన, తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కాగా, రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ఈనెల 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# కేరళ మరో అద్భుతం- దేశంలోనే అత్యంత పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా రికార్డు



**కేరళ :** విద్య, అక్షరాస్యతలో దూసుకెళ్తున్న కేరళ మరో అద్భుతం సృష్టిం చింది. దేశంలోనే అతిదారిద్ర్యాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సెషన్?లో విజయన్ ఈ విషయాన్ని వెల్లడించారు'ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి నిర్ణయం పేదరిక నిర్మూలనపైనే'2021లో ఎల్డీఎఫ్ సర్కార్ అధికారంలోకి వచ్చి, కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో పేదరిక నిర్మూలన కూడా ఒకటని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన హామీలను నెరవేర్చడానికి ఇది నాంది అని వెల్లడించారు.'నేటి కేరళ ఆవిర్భావ దినోత్సవం చరిత్రలో నిలిచిపోయింది. ఎందుకంటే కేరళను అత్యంత పేదరికం లేని మొదటి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో మేము విజయం సాధించాం. ఈ శాసనసభ అనేక చారిత్రక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్షిగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే తరుణంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశమైంది. కేవలం రెండు నెలల్లో అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించాం. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో కేరళ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ (కిలా) సమన్వయంతో ఈ ప్రక్రియ ప్రజల భాగస్వామ్యంతో జరిగింది. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలను గుర్తించడం ద్వారా ఈ చారిత్రక ప్రాజెక్ట్ ప్రారంభమైంది. కడు పేదరికాన్ని గుర్తించడం మొదట వడక్కంచెరి మున్సిపాలిటీ, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశాం.'విపక్షాలపై ఫైర్అలాగే కేరళలో అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్ష నేత వీడీ సతీశన్ చేసిన వ్యాఖ్యలను కేరళ సీఎం విజయన్ తోసిపుచ్చారు. విపక్ష నేత వ్యాఖ్యలు అప్రస్తుతమన్నారు. అతిదారిద్ర్యం నిర్మూలనపై ఇంతకుముందే ప్రకటించామని, ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఇది చారిత్రక ప్రకటన అని, ప్రపంచానికి తెలియజేసేందుకు అసెంబ్లీలో ప్రకటిస్తున్నామని చెప్పారు. విపక్ష నేత దీన్ని మోసం అంటున్నారని మండిపడ్డారు.'వారు చరిత్రలో దోషలుగా మిగిలిపోతారు'అలాగే అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్షాలు చేసిన విమర్శలపై మంత్రి ఎంబీ రాజేశ్ మండిపడ్డారు. రాష్ట్రం చరిత్రాత్మక విజయం సాధించినా కేరళ పైరవీ రోజున ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాయని విమర్శించారు. చైనా తర్వాత, తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడంలో ప్రపంచంలో కేరళ రెండో స్థానంలో నిలిచిందన్నారు. "కేరళ పైరవీ రోజున రాష్ట్రం సాధించిన చరిత్రాత్మక విజయాన్ని చూసి గర్వపడానికి బదులుగా, ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాలని నిర్ణయించుకున్నాయి. చరిత్రలో విపక్ష నేతలు దోషులుగా మిగిలిపోతారు." అని ఎంబీ రాజేశ్ తెలిపారు."2021లో వరుసగా రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విజయన్ సర్కార్ తన మొదటి కేబినెట్ సమావేశంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించడానికి ఒక ప్రత్యేక పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. అతిదారిద్ర్యంలో ఉన్న కుటుంబాలను గుర్తించిన తర్వాత, వారి కోసం సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేశాం. ప్రభుత్వం 64,006 కుటుంబాలను తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చింది." అని ఎంబీ రాజేశ్ వెల్లడించారు.సీపీఎంపై బీజేపీ విమర్శలుఅయితే ఈ ప్రకటనలను కేరళ బీజేపీ చీఫ్ రాజీవ్ చంద్రశేఖర్ ఖండిం చారు. రాష్ట్రంలోని పాలక సీపీఎం ప్రభుత్వం తీవ్ర పేదరికాన్ని తగ్గించినట్లు క్రెడిట్ పొందిందని విమర్శించారు. ఈ ప్రకటన పేదలను ఎగతాళి చేయడమేనన్నారు. "నిజానికి కొన్ని లక్షల మందిని మాత్రమే తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుక ొచ్చింది సీపీఎం ప్రభుత్వం. కానీ ప్రజలందర్నీ తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చామని చెప్పడం పేదలను ఎగతాళి చేయడమే. ప్రజలను తప్పుదారి పట్టించడానికి, అబద్ధాలను వ్యాప్తి చేసి రాజకీయ ప్రయోజనం పొందడానికి కేరళ సర్కార్ ప్రయత్నిస్తోంది." అని రాజీవ్ చంద్రశేఖర్ మండిపడ్డారు.

# ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చండి



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ డిమాండ్ చేశారు.అలాగే పాత ఢిల్లీ రైల్వే స్టేషన్‌ను 'ఇంద్రప్రస్థ జంక్షన్'గా, అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 'ఇంద్రప్రస్థ విమానాశ్రయం'గా మార్చాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు శనివారం లేఖ రాశారు. ఢిల్లీ చరిత్ర వేల సంవత్సరాల నాటిది మాత్రమే కాదని, భారతీయ నాగరికత, ఆత్మతోపాటు పాండవులు స్థాపించిన శక్తివంతమైన 'ఇంద్రప్రస్థ' నగరం సంప్రదాయాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థం'గా మార్చడం వల్ల చరిత్ర, సంస్కృతి, విశ్వాసం పునరుజ్జీవితమవుతుందన్నారు కాగా, దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి పురాతన గుర్తింపులతో తిరిగి కనెక్ట్ అవుతున్నాయని ఢిల్లీ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ గుర్తు చేశారు. అదే మాదిరిగా ఢిల్లీని కూడా పురాతన మూలాలతో అనుసంధానం చేయాలని కోరారు. 'ఢిల్లీ కేవలం ఆధునిక మహానగరం మాత్రమే కాదు. భారతీయ నాగరికత, ఆత్మ. ఢిల్లీని దాని అసలు రూపంలో గౌరవించాలి. పేరు మార్పు చారిత్రక న్యాయం మాత్రమే కాదు. సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు ఒక ముఖ్యమైన అడుగు కూడా. ఇది చరిత్రను పునరుద్ధరిస్తుంది. చారిత్రక న్యాయం, సాంస్కృతిక గౌరవాన్ని సూచిస్తుంది' అని ఆ లేఖలో పేర్కొన్నారుమరోవైపు ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం వల్ల భారత రాజధాని అధికార కేంద్రమే కాదని మతం, నీతి, జాతీయవాదానికి చిహ్నం అనే సందేశాన్ని భవిష్యత్ తరాలకు పంపుతుందని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. అలాగే పాండవుల గొప్ప విగ్రహాలను దేశ రాజధానిలో ఏర్పాటు చేయాలని కోరారు. పాండవుల నీతి, ధర్మం, ధైర్యానికి చిహ్నంగా కొత్త తరానికి ఇవి గుర్తు చేస్తాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాతోపాటు ఇతర మంత్రులకు కూడా ఆ లేఖ ప్రతులను ఆయన పంపారు.

# షట్‌డౌన్ ఎఫెక్ట్‌తో అమెరికాలో ఆర్థిక సంక్షోభం




**అమెరికా:** ప్రభుత్వం షట్‌డౌన్ అయి నేటికి సరిగ్గా నెలరోజులైంది. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కకపోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించింది. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ గణాంకాలు చెబుతున్నాయి.ఈ ప్రతిష్ఠంభణ మరింత ఎక్కువ కాలం కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వారం కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ విడుదల చేసిన తాజా అంచనాల ప్రకారం.. ఈ షట్‌డౌన్ కారణంగా ఇప్పటికే 7 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇలాగే కొనసాగితే ఆర్థిక నష్టం మరింత పెరుగుతుంది. షట్‌డౌన్ ఆరు వారాలు కొనసాగితే నష్టం 11 బిలియన్ డాలర్లకు, 8 ఉంది. మరోవైపు ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థ దుర్బలంగా ఉందని, ప్రభుత్వ షట్‌డౌన్ ప్రజలు అనుకున్న దానికంటే చాలా వేగంగా పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని మూడీస్ అనలిటిక్స్ చీఫ్ ఎనకామినస్ట్ మార్క్ జాండి హెచ్చరించారు.సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ప్రకటించింది. అమెరికా కాలమానం ప్రకారం సెప్టెంబర్ 30, అర్ధరాత్రి (11:59 నిమిషాలు) వరకు ఆ బిల్లు క్లియరెన్స్ కోసం ఎదురుచూశారు. కానీ డెమోక్రాట్లు తగ్గకపోవడంతో.. ట్రంప్ సర్కారు షట్‌డౌన్ ప్రకటించింది. సేనేట్‌లో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా.. బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. ఫండింగ్ బిల్లు సేనేట్‌లో పాస్ కాకపోవడం వల్ల నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌజ్ పేర్కొన్నది. గడిచిన ఏడేళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, నవంబర్ 1:** దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటరోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. తాజాగా శనివారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచీ పేలవమైన స్థాయిలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. శనివారం ఉదయం రాజధాని ప్రాంతంలో ఓవరాల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 245గా నమోదైంది.మరోవైపు వాయు కాలుష్యం నివారించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. బీఎస్ 6నిబంధనలు పాటించని వాణిజ్య వాహనాలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. వాయు కాలుష్యం పెరిగిపోవడం దృష్ట్యా ఢిల్లీలో ఎన్సీఆర్ లో గ్రాప్ 1 కాలుష్య నియంత్రణ చర్యలు అమలవుతున్నాయి. తాజాగా గ్రాప్-2(2 )అమలు, నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. బొగ్గు, కట్టెల వాడకం, డీజిల్ జనరేటర్ సెట్లపై నిషేధం ఉంది. ఈ వాయు కాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో బాధ పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎయిర్ క్వాలిటీ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత( ) 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఏక్యూఐ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక ఏక్యూఐ 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఏక్యూఐ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యతమరింత దారుణంగా ఉందని సూచిస్తుంది.

## మళ్లీ పాక్ ఏదైనా మూరపు చర్యకు దిగితే భారత ఆర్మీ చీఫ్ వార్నింగ్



**న్యూఢిల్లీ, నవంబర్ 1:** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూరపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారుఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. ముగ్గురు స్నేహితులు (త్రివిధ దళాధిపతులు) సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరు' అని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు.భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## మరో ఛాన్స్ ఇవ్వండి నితీష్ వీడియో సందేశం



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మరో ఛాన్స్ ఇవ్వాలని, జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీష్ కుమార్ ప్రజలను కోరారు. ఈ మేరకు ఒక వీడియో సందేశాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. రాష్ట్రాన్ని ఎన్డీయే మాత్రమే అభివృద్ధి చేయగలదని, తన హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి గణనీయంగా జరిగిందని తెలిపారు.'ఎన్డీయే అభ్యర్థులను గెలిపించి మరోసారి మాకు అవకాశం ఇవ్వండి. గెలిచిన అనంతరం బిహార్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం. రాష్ట్రాల్లో అగ్రగామిగా నిలుపుతాం' అని నితీష్ తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్‌పై విమర్శలు గుప్పిస్తూ, 2005లో తాను ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టినప్పుడు బిహార్ పరిస్థితి అతి దయనీయంగా ఉండేదని, బిహారీలంటేనే చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని చెప్పారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాభివృద్ధి కోసం తాను రేయింబవళ్లు కష్టపడ్డానని వివరించారు.విద్య, ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం ఎంతో చేసిందని, దళితులు, వెనుకబడిన వర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేసిందని, బిహారీలకు గౌరవం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం మహిళల కోసం చేసిందేమీ లేదని, మహిళా సాధికారత కోసం తాము విశేషమైన కృషి చేశామని చెప్పారు. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా నవంబర్ 6, 11న జరుగనుడగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి..

## 700 కోట్ల అక్రమాస్తుల కేసులో మాజీ మంత్రిపై దర్యాప్తునకు గవర్నర్ ఆమోదం



**చండీఘడ్:** శిరోమణి అకాలీ దళ్ మాజీ మంత్రి బిక్రమ్ సింగ్ మజీతియాపై అక్రమాస్తుల ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో అతనిపై కేసులో విచారణ చేపడుతున్నది. అయితే మజీతియాపై దర్యాప్తు చేపట్టేందుకు పంజాబ్ గవర్నర్ గులాబ్ చాంద్ కటారియా శనివారం అనుమతి ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం ఆయన తన ఆమోదం తెలిపారు. సెప్టెంబర్ 8వ తేదీన పంజాబ్ క్యాబినెట్ చేసిన ప్రతిపాదన ఆధారంగా గవర్నర్ ఆ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రి మజీతియా వద్ద సుమారు 700 కోట్ల విలువైన అక్రమ ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు సుమారు 1200 శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. 2013లో డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్ ద్వారా సుమారు 540 కోట్లు ఆయన మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు కేసు బుక్కైంది.మజీతియా నియోజకవర్గం నుంచి మజీతియా మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యారు. జూన్ 25వ తేదీ ఆయన్ను అమృత్‌సర్‌లో అరెస్టు చేశారు. అతని ఇంటి నుంచి డిజిటల్ డివైస్‌లు, ప్రాపర్టీ డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులను విజిలెన్స్ బ్యూరో సీజ్ చేసింది. మొహాలీ కోర్టు ఆయనకు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఆ తర్వాత జూలై 6న జుడిషియల్ కస్టడీలోకి తీసుకెళ్లారు. ఆగస్టు 22వ తేదీన విజిలెన్స్ బ్యూరో పూర్తి వివరాలతో అభియోగాలు నమోదు చేసింది. సుమారు 200 మంది సాక్ష్యుల నుంచి 40 వేల పేజీల ఆధారాలను సేకరించింది.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన శ్రేయస్ అయ్యర్



క్రికెట్ అభిమానులకు శుభవార్త.. స్టార్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. సిడ్నీ ఆసుపత్రి నుంచి శ్రేయస్ ఇవాళ డిశ్చార్జ్ అయినట్లు తెలిపింది. ప్రస్తుతం అతడి ఆరోగ్యం స్థిరంగా ఉందని, క్రమంగా కోలుకుంట ున్నట్లు వెల్లడించింది. 'శ్రేయస్ అయ్యర్ ఆరోగ్యం నిలకడగా ఉంది. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. అతడు కోలుకుంటున్న తీరుపై బీసీసీఐ వైద్య బృందంతో పాటు సిడ్నీ, భారత వైద్య నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో అతడిని ఈరోజు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు' అని బీసీసీఐ తెలిపింది.ఆస్ట్రేలియా టూర్‌లో శ్రేయస్ అయ్యర్ గాయపడిన విషయం తెలిసిందే. మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ.. క్యాచ్ అందుకుంటున్న సమయంలో అయ్యర్‌కు గాయమైంది. మూడో వన్డేలో హర్షిత్ రానా ఓవర్లో అలెక్స్ క్యారీ థర్డ్‌మ్యాన్ దిశలో కొట్టిన బంతిని అయ్యర్ డైవ్ చేస్తూ అందుకున్నాడు. సూపర్ క్యాచ్ పట్టిన అతడు.. ఆ తర్వాత ఎడవ ువైపు పక్కటెముల నొప్పితో విలవిల్లాడాడు. దీంతో శ్రేయస్ అయ్యర్‌ని సిడ్నీ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో రెండురోజులుపాటూ చికిత్స పొందిన ఈ స్టార్ ప్లేయర్.. ప్రస్తుతం కోలుకుంటున్నాడు. పూర్తిగా కోలుకునేందుకు మూడు వారాలకు పైగా సమయం పట్టనుందని సమాచారం.

# రో-కో ఇక్కడే ఉంటారు: అరుణ్ ధుమాల్




భారత స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడుతారా? ప్రస్తుతం అందరిలో నెలకొన్న వంద డాలర్ల ప్రశ్న ఇది. తాజాగా ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో వీరిద్దరూ అద్భుత ప్రదర్శనలే చేశారు. రోహిత్ శర్మ సెంచరీ, హాఫ్ సెంచరీ చేయగా.. విరాట్ కోహ్లీఓ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఇప్పటికే టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన రో-కో.. మళ్లీ సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్ వరకూ అంతర్జాతీయ క్రికెట్ ఆడరు. రానున్న వన్డే ప్రపంచ కప్(2027 వరకూ కెరీర్‌ను కొనసాగించాలనేది వారి అభిమతం కాగా.. అభిమానుల ఆకాంక్ష కూడా ఇదే. కానీ మేనేజ్‌మెంట్ వారికి అవకాశాలు ఇస్తుందా? అనేది కూడా ఓ సందిగ్ధతే. ఈ క్రమంలో ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దృష్టికి రో-కో భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న వచ్చింది.'చాలా కాలంగా భారత రిజర్వ్ బెంచ్ గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాం. ఇప్పుడీ టీమిండియాను చూడండి.. ఓ పద్నాలుగేళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీజట్టులో తన ప్లేస్ కోసం సిద్ధంగా ఉన్నాడు. ఇలాంటప్పుడు చాలామంది రోహిత్, విరాట్ రిటైర్ అవుతారనే అనుకుంటారు. కానీ వారెక్కడికీ వెళ్లరు.. ఇక్కడే ఉంటారు. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో రోహిత్ ఆటను చూశాం.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కూడా సొంతం చేసుకున్నాడు. భారత్‌కు తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించేందుకు వీరిద్దరు ఏ మాత్రం వెనుకాడరు. వారి జీవితం భారత క్రికెట్‌కు అంకితం చేశారు' అని అరుణ్ ధుమాల్ వ్యాఖ్యానించారు.మినీ వేలం అప్పుడే..!ఐపీఎల్ 2026(2026) సీజన్‌కు సంబంధించి మినీ వేలం వచ్చే నెలలో జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే వీటిపై ఇప్పటి వరకు అధికారికంగా బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. గత రెండేళ్లు ఈ వేలం విదేశాల్లోనే జరిగిన విషయం తెలిసిందే. 2023లో దుబాయ్, 2024లో సౌదీ అరేబియా వేదికగా వేలం నిర్వహించారు. ఇప్పుడు స్వదేశంలోనే నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. డిసెంబర్ 13-15 తేదీల్లో ఐపీఎల్ మినీ వేలం జరిగే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. రిటైన్ లిస్ట్‌తో పాటు వదిలేసే ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసే పనిలో ఫ్రాంచైజీలు బిజీగా ఉన్నాయి.

# మూడోసారి ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్




2025 నవంబర్ 2న డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో క్రికెట్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం లిఖించనున్నారు. మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్ భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతుంది. ఒకవైపు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు తమ సొంత గడ్డపై కప్ కరువును తీర్చుకోవడానికి బరిలోకి దిగుతుంది. మరోవైపు లారా వోల్వార్డ్‌తో కూడిన సౌతాఫ్రికా జట్టు ఉంది. ఇది మొదటిసారి ఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. కానీ ఈ మహా సంగ్రామంలో భారత్, సౌతాఫ్రికా స్ట్రాంగ్ జట్టు మాత్రమే కాదు. ఒక 20 ఏళ్ల పాత రికార్డు కూడా సవాలుగా నిలుస్తుంది.మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఈసారి క్రికెట్ ప్రపంచం ఒక కొత్త ఛాంపియన్‌ను చూస్తుంది. భారత్, సౌతాఫ్రికా ఇంతవరకు ఒక్కసారి కూడా ఈ టోర్నమెంటును గెలుచుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత జట్టుకు తమ సొంత గడ్డపై ఈ నిరీక్షణకు ముగింపు పలకడానికి ఇది ఒక పెద్ద అవకాశం. కానీ భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సౌతాఫ్రికా చివరిసారిగా 2005లో ఓడించింది. దీని తర్వాత ప్రతిసారి ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.రెండు జట్ల మధ్య ప్రపంచ కప్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో రెండు జట్లు మూడుసార్లు గెలుపొందాయి. కానీ 2005లో భారత్ చివరి విజయం తర్వాత సౌతాఫ్రికా వరుసగా 3 మ్యాచ్‌లలో గెలిచింది. వీటిలో ఈ టోర్నమెంట్ లీగ్ దశ మ్యాచ్ కూడా ఉంది. అంటే గత మూడు ప్రపంచ కప్ మ్యాచ్‌లలో సౌతాఫ్రికా ఆధిపత్యం సాధించింది. లీగ్ దశలో సౌతాఫ్రికా భారత్‌ను ప్రతి విభాగంలోనూ అధిగమించి సులభంగా విజయం సాధించింది. ఇప్పుడు ఫైనల్‌లో అదే జట్టు మళ్ళీ ఎదురవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత జట్టు ఛాంపియన్ కావాలంటే 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ పరంపరను ఎలాగైనా బద్దలు కొట్టాలి.భారత మహిళల జట్టు తమ క్రికెట్ చరిత్రలో మూడోసారి మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. గత రెండుసార్లు ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. 2005 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అదేవిధంగా 2017 ప్రపంచ కప్‌లో అది ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోయింది. కానీ ఈసారి అది ఎటువంటి ఛాన్స్ వదలిపెట్టలేదు.

# టాప్ ఆర్డర్ ఫెయిల్యూర్



ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా బ్యాటింగ్ పతనం, జట్టు వ్యూహాలపై, బ్యాటింగ్ ఆర్డర్‌పై ప్రశ్నలు లేవనెత్తింది. ఈ మ్యాచ్‌లో కేవలం ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. జట్టు కేవలం 125 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ టీమిండియా వ్యూహాత్మక విధానంలోని లోపాలను సూచించారు. ముఖ్యంగా, బ్యాటింగ్ ఆర్డర్‌ను పదే పదే మార్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్‌ను మూడవ స్థానంలో పర్మనెంట్ బ్యాట్స్‌మన్‌గా ఉంచాలని పఠాన్ సూచించారు. అలాగే సంజు శాంసన్‌ను స్థానం మార్చి ఆడించడం వల్ల కలిగే నష్టాల పై ఇర్ఫాన్ వివరణ ఇచ్చారు.ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో భారత్ ఘోరంగా ఓడిపోవడానికి బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలే ప్రధాన కారణమని మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషించారు. టీమిండియా కేవలం 125 పరుగులకే ఆలౌట్ కాగా అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. సంజు శాంసన్‌ను మూడో స్థానంలో పంపించినా, ఆయన కేవలం 2 పరుగులకే అవుట్ కావడంపై విమర్శలు వచ్చాయి. ఈ వైఫల్యంపై స్పందించిన ఇర్ఫాన్ పఠాన్, సూర్యకుమార్ యాదవ్‌ను టీమిండియాకు పర్మనెంట్ నంబర్ 3 బ్యాట్స్‌మన్‌గా ఉంచాలని సూచించారు.పఠాన్ ప్రకారం.. టీ20 క్రికెట్‌లో ఫ్లెక్సిబిలిటీ ముఖ్యమే అయినప్పటికీ అది ఒక లిమిట్ వరకు మాత్రమే ఉండాలి. "టీ20 క్రికెట్‌లో ఓపెనర్లు కాకుండా మిగతా ఎవరికీ స్థానం స్థిరంగా ఉండదు. ఫ్లెక్సిబిలిటీ అవసరం అనేది నిజమే. కానీ ఫ్లెక్సిబిలిటీ పేరుతో మీరు స్టెబిలిటీని కోల్పోయేంతగా ఎలాస్టిక్ లా సాగదీయకూడదు.

# ఆ జీఎస్టీ రిటర్నులు చెల్లవ్




గడువు దాటాక మూడేండ్లు, అంతకన్నా ఎక్కువకాలం నుంచి పెండింగ్‌లో ఉంటున్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రిటర్నులను నవంబర్ ట్యాక్స్ పీరియడ్ నుంచి వ్యాపార సంస్థలు దాఖలు చేయడం కుదరదని జీఎస్టీ నెట్‌వర్క్ ప్రకటించింది. సదరు రిటర్నుల ఫైలింగ్‌ను తిరస్కరిస్తామని ఓ ప్రకటనలో పేర్కొన్నది. జీఎస్టీ నమోదిత వ్యాపార సంస్థలకు చెందిన నెల, త్రైమాసిక, వార్షిక రిటర్నులన్నింటి పరిస్థితి ఇంతేనని స్పష్టం చేసింది. ఈ మేరకు జీఎస్టీ పోర్టల్ అప్‌గ్రేడై ఉంటుందని తాజా అడ్వైజరీలో తెలిపింది.కాగా, 2023లో కేంద్ర ప్రభుత్వం. గడువు దాటిన జీఎస్టీ రిటర్నుల ఫైలింగ్‌కు సంబంధించి నిర్దిష్ట సమయాన్ని సూచించింది. మూడేండ్లు మించితే ఫైలింగ్‌ను నిషేధిస్తామని పేర్కొంటూ జీఎస్టీ చట్ట సవరణలు చేసింది. ఈ క్రమంలో ఈ ఏడాది డిసెంబర్ 1 నుంచి 2022 అక్టోబర్‌తోనే గడువు తీరిన నెలవారీ జీఎస్టీ రిటర్న్ ఫారాలు జీఎస్టీఆర్-1, జీఎస్టీఆర్-3బీ ఫైలింగ్ కుదరదు. అలాగే 2020-21 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక జీఎస్టీ రిటర్న్ ఫారం జీఎస్టీఆర్-9ను కూడా దాఖలు చేయలేము.

రూ.32 కోట్ల జీఎస్టీ ఎగవేతరూ.32 కోట్ల జీఎస్టీ ఎగవేతలతో ప్రమేయమున్న నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయింల మోసాన్ని జీఎస్టీ అధికారులు బట్టబయలు చేశారు. ఈ కేసులో ఒకరిని ఢిల్లీ సీజీఎస్టీ సౌత్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు అరెస్టు కూడా చేశారని శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎలాంటి వస్తు సరఫరా లేదా సేవలను అందించకుండానే నకిలీ ఇన్వాయిస్‌ల ఆధారంగా ఐటీసీ క్లెయిం లకు ఓ సంస్థ పాల్పడిందని చెప్పింది. దాదాపు రూ.31.95 కోట్ల జీఎస్టీని ఎగవేశారని పేర్కొన్నది.

# వినియోగదారులకు అలర్ట్ నవంబర్ 1 నుంచి మారిన నిబంధనలు ఇవే




ఆధార్ అప్‌డేట్ రుసుము మారింది: భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ పిల్లల ఆధార్ కార్డులకు బయోమెట్రిక్ అప్‌డేట్‌ల కోసం రూ.125 రుసుమును రద్దు చేసింది. ఈ రుసుము ఒక సంవత్సరం పాటు ఉచితం. పెద్దలకు, పేరు, పుట్టిన తేదీ, చిరునామా లేదా మొబైల్ నంబర్ వంటి వివరాలను అప్‌డేట్ చేయడానికి రూ.75 ఖర్చవుతుంది. అయితే వేలిముద్ర లేదా ఐరిస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ అప్‌డేట్‌లకు రూ.125 ఖర్చవుతుంది.కొత్త బ్యాంక్ నామినేషన్ నియమాలు: నవంబర్ 1 నుండి బ్యాంకులు వినియోగదారులు ఒకే ఖాతా, లాకర్ లేదా సేఫ్ డిపాజిట్ కోసం నలుగురి వరకు నామినేట్ చేయడానికి అనుమతిస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు నిధులను అందుబాటులోకి తీసుకురావడం, యాజమాన్యంపై వివాదాలను నివారించడం ఈ కొత్త నియమం లక్ష్యం. నామినీలను జోడించే లేదా మార్చే ప్రక్రియను కూడా వినియోగదారుల కోసం సరళీకృతం చేశారు. మీరు ఇప్పుడు ఎటువంటి సహాయక పత్రాలను సమర్పించకుండానే మీ ఆధార్ చిరునామా, పుట్టిన తేదీ లేదా పేరును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు.కొత్త స్లాబ్‌లు అమలు: నవంబర్ 1 నుండి ప్రభుత్వం కొన్ని వస్తువులకు ప్రత్యేక రేట్లతో కొత్త రెండు-స్లాబ్ వ్యవస్థను అమలు చేస్తుంది. గతంలో ఉన్న 5%, 12%, 18%, 28% నాలుగు-స్లాబ్ వ్యవస్థ భర్తీ చేసింది. 12%, 28% స్లాబ్‌లు తొలగించారు. అయితే విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై 40% పన్ను విధించనున్నారు. ఈ చర్య భారతదేశ పరోక్ష పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.%చీూా% నుండి %ఖూా% కి కాలపరిమితి పొడిగింపు: జాతీయ పెన్షన్ వ్యవస్థ) నుండి ఏకీకృత పెన్షన్ పథకం మారాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి నవంబర్ 30 వరకు గడువు ఉంది. ఈ పొడిగింపు ఉద్యోగులకు సమీక్షించడానికి ఎక్కువ సమయం ఇస్తుంది.పెన్షనర్లు జీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించాలి: అన్ని పదవీ విరమణ చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నవంబర్ చివరి నాటికి వారి వార్షిక జీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించాలి. దీనిని వారి బ్యాంకు శాఖలో లేదా జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో చేయవచ్చు. గడువును దాటితే పెన్షన్ చెల్లింపులలో ఆలస్యం లేదా అడ్డంకులు ఏర్పడవచ్చు.లాకర్ ఫీజులు సవరించారు: పంజాబ్ నేషనల్ బ్యాంక్ త్వరలో భారతదేశం అంతటా దాని లాకర్ అద్దె ఫీజులను సవరించనుంది. కొత్త రేట్లు లాకర్ పరిమాణం, కేటగిరిపై ఆధారపడి ఉంటాయి. నివేదికల ప్రకారం, అప్‌డేట్ చేసిన ఫీజులు నవంబర్‌లో ప్రకటించనున్నట్లు, నోటిఫికేషన్ తర్వాత 30 రోజుల అనంతరం అమలులోకి వస్తాయని భావిస్తున్నారు.ꢀార్డ్ వినియోగదారులకు కొత్త రుసుములు: నవంబర్ 1 నుండి, కార్డ్ వినియోగదారులు , వంటి థర్డ్-పార్టీ యాప్‌ల ద్వారా చేసే విద్య సంబంధిత చెల్లింపులపై 1% రుసుము వసూలు చేయనుంది. అదనంగా కార్డ్‌ని ఉపయోగించి వారి డిజిటల్ వాలెట్‌కు రూ.1,000 కంటే ఎక్కువ మొత్తాన్ని జోడించినట్లయితే 1% రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

# భారీగా బంగారం నిల్వలు పెంచుతున్న భారత్



ఒకపక్క అంతర్జాతీయంగా వాణిజ్యంలో అవకతవకలు మరోపక్క యుద్ధాల నేపథ్యంలో బంగారం ఒక సురక్షితమైన పెట్టుబడిగా మారింది. దీంతో పలు దేశాలతో పాటు కేంద్ర బ్యాంకులు కూడా తమ పోర్ట్‌ఫోలి యోలో బంగారం వాటాను పెంచుకుంటున్నాయి. ప్రస్తుతం భారత్ దగ్గర సెప్టెంబర్ నెలాఖరు నాటికి మొత్తం 880.8 టన్నుల బంగారం నిల్వలు ఉండగా వీటిలో చాలా వరకు విదేశాల్లోనే ఉన్నాయి. భారత్ వీటిని ఇప్పుడు స్వదేశానికి రప్పిస్తుంది.భారిగా బంగారం తరలింపుభారత్ దగ్గర మొత్తం 880 టన్నులకుపైగా బంగారు నిల్వలు ఉండగా వీటిలో 575.8 టన్నుల బంగారం మాత్రమే ఇండియాలో ఉంది. మిగతాది విదేశాల్లో ఉంది. విదేశీ వర్తకం చేయడం కోసం బంగారాన్ని పెట్టి డాలర్స్ ను ట్రేడ్ చేస్తుంటాయి దేశాలు. అయితే ఇప్పుడు భారత్ ప్లాన్ మార్చింది. విదేశాల్లో ఉన్న బంగారాన్ని మెల్లగా ఇండియాకు తరలిస్తుంది భారత ప్రభుత్వం. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లోనే ఏకంగా 64 టన్నుల బంగారాన్ని.. భారత్ తన సొంత ఖజానాకు చేర్చింది. గత నాలుగేళ్లలో దేశంలోని బంగారు నిల్వలు దాదాపు రెట్టింపు అయ్యాయి.కారణం ఇదే.విదేశాల్లో ఉన్న బంగారాన్ని భారత్ వెనక్కి తీసుకొచ్చేందుకు ముఖ్యమైన కారణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు. ఆర్థిక యుద్ధాలు జరుగుతున్న క్రమంలో కొన్నిదేశాలు విదేశీ ఆస్తుల్నిబ్లాక్ చేసే అవకాశం కూడా ఉంది. గతంలో రష్యా, అఫ్ఘానిస్థాన్ విదేశీ కరెన్సీ నిల్వల్ని జీ7 దేశాలు బ్లాక్ చేశాయి. కాబట్టి ఇలాంటి పరిస్థితులు మనదేశానికి ఎదురవ్వకుండా మన బంగారాన్ని మనం తెచ్చేసుకుంటున్నాం అన్న మాట. గత నాలుగేళ్లలోనే దాదాపు 280 టన్నుల బంగారాన్ని భారత్ వెనక్కి రప్పించింది. ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.2.200 ఎగబాకి రూ.1,25,600కి చేరుకున్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన తులం బంగారం ధర అంతే స్థాయిలో ఎగబాకి రూ.1,25,000గా నమోదైంది.ఆభరణాల వర్తకులు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర రూ.2.200 ఎగబాకి రూ.1,25,600కి చేరుకున్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన తులం బంగారం ధర అంతే స్థాయిలో ఎగబాకి రూ.1,25,000గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,000 డాలర్ల పైకి చేరుకోగా, వెండి 48.97 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. మరోవైపు, ఫ్యూచర్ మార్కెట్లో ధరలు తగ్గుముఖం పటాయి. పదిగ్రాముల గోల్డ్ ధర రూ.218 తగ్గి రూ.1,21,290కి దిగొచ్చింది.రూపాయి పతనంతో పసిడి ధరలు పుంజుకున్నాయని హెచ్‌డీఎఫ్ఈసీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అయినప్పటికీ వెండి ధరలు భారీగా తగ్గాయి. కిలో వెండి రూ.2,000 దిగొచ్చి రూ.1,53,000గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,000 డాలర్ల పైకి చేరుకోగా, వెండి 48.97 డాలర్ల వద్ద కొనసాగుతున్నది. మరోవైపు, ఫ్యూచర్ మార్కెట్లో ధరలు తగ్గుముఖం పటాయి. పదిగ్రాముల గోల్డ్ ధర రూ.218 తగ్గి రూ.1,21,290కి దిగొచ్చింది.ఫ్యూచర్ లో మరింత బంగారాన్ని వెనక్కి తెచ్చే అవకాశం ఉంది. అలాగే దేశంలో ఉన్న బంగారు నిల్వలను పెంచే దిశగా కూడా ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది. ఇనాక్టివ్‌గా ఉన్న గోల్డ్ మైన్స్ ను యాక్టివేట్ చేసే ప్లాన్ కూడా ఉన్నట్టు కనిపిస్తుంది: గత 10 రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరల తగ్గుదల శుక్రవారం నుంచి కాస్త బ్రేకులు పడ్డాయ. బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 1,23,290 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,010 వద్ద కొనసాగుతోంది. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఇక శుక్రవారం ఉదయం 6:30 గంటలకు అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ (సుమారు 28.34 గ్రాములు) కు %వి%4030.80 (సుమారు రూ. 357,575 ) గా నమోదైంది. ఇది %వి%14.90 పెరిగింది. అయితే, వెండి 0.01% స్వల్పంగా తగ్గింది. వెండి ఔన్స్ కు %వి%48.61 (సుమారు రూ. 4,313 ) వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా శనివారం నవంబర్ 1న కూడా పెరిగిన ధరలతోనే కొనసాగుతున్నాయి.

## శర్వానంద్ న్యూ లుక్‌కి కారణం ఆ లేడీనా




టాలీవుడ్ హీరోలు సినిమాల కోసం తమ లుక్‌లో చేసే మార్పులు ఎప్పుడూ చర్చనీయాంశం అవుతుంటాయి. ఇప్పుడు ఆ లిస్ట్‌లో చేరారు చార్మింగ్ స్టార్ శర్వానంద్ . కొత్త మూవీ కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. సిక్స్ ప్యాక్ బాడీతో, సన్నగా మారిన కొత్త లుక్‌లో శర్వా ఫోటోలు కొద్ది రోజులుగా సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా స్లిమ్ అండ్ స్టైలిష్‌గా కనిపిస్తున్న శర్వానంద్‌ను చూసి నెటిజన్లు "ఇది శర్వానందేనా?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు.యూత్ ట్రెండ్‌కు తగినట్లుగా ఆయన ఈసారి పూర్తిగా కొత్త అవతారంలో కనిపించబోతున్నారు. దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన "బైకర్" ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ చేసింది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా సినిమాలో శర్వా రేసర్‌గా నటిస్తున్నారు. ఆ లుక్ కోసం ఆయన కొన్ని నెలల పాటు కఠినమైన వర్కౌట్స్, డైట్ ఫాలో అయ్యారని సమాచారం. అయితే శర్వా లుక్ వెనక విదేశాలకి చెందిన ఫిట్‌నెస్ లేడి ట్రైనర్ ఉన్నట్టు తెలుస్తుంది. ఆమె పర్యవేక్షణలో శర్వానంద్ ఇలాంటి లుక్‌లోకి మారాడని తాజాగా వైరల్ అవుతున్న వీడియోని చూస్తే అర్థమవుతుంది. ఈ వీడియో చూస్తుంటే శర్వానంద్ మంచి సక్సెస్ కోసం చాలా హార్డ్ వర్క్ చేసినట్టు అర్థమవుతుంది.ఈ మూవీలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, విక్రమ్ సమర్పకుడు. సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్ శర్వా తండ్రిగా, బ్రహ్మాజీ , అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. 1990%–%2000 రేసింగ్ థీమ్ కథతో తెరకెక్కుతున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటివరకు యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో శర్వా చేసిన సినిమాలు హిట్స్‌గా నిలిచిన నేపథ్యంలో, "బైకర్" కూడా అదే విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఫ్యాన్స్‌లో ఉంది.ఇక శర్వానంద్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతున్న "నారీ నారీ నడుమ మురారి" వచ్చే సంక్రాంతికి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో సాక్షి వైద్య,స ంయుక్త హీరో యిన్లుగా నటిస్తున్నారు. అలాగే సంపత్ నంది దర్శకత్వంలో "భోగి" , శ్రీను వైట్లతో మరో కొత్త ప్రాజెక్ట్‌లో కూడా నటించబోతున్నట్లు సమాచారం.

## ఘనంగా అల్లు శిరీష్ నిశ్చితార్థ వేడుక



టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనున్నారు. తన స్నేహితురాలు నయనికతో కలిసి మరికొన్ని రోజుల్లో ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో తాజాగా అక్టోబర్ 31న వీరిద్దరి నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. ఇందుకు సంబంధించిన ఫోటోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన స్నేహితురాలు నయనికతో కలిసి మరికొన్ని రోజుల్లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ క్రమంలోనే వీరిద్దరి నిశ్చితార్థ వేడుక శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పనున్నారు. తన స్నేహితురాలు నయనికతో కలిసి మరికొన్ని రోజుల్లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ క్రమంలోనే వీరిద్దరి నిశ్చితార్థ వేడుక శుక్రవారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది.ఇరు కుటుంబాలతోపాటు అతికొద్ది మంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో అల్లు శిరీష్, నయనిక నిశ్చితార్థ వేడుక జరిగినట్లు తెలుస్తోంది. రెండు కుటుంబాల పెద్దల సమక్షంలలో వీరిద్దరు ఉంగరాలు మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ వైరలవుతున్నాయి. ఇరు కుటుంబాలతోపాటు అతికొద్ది మంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో అల్లు శిరీష్, నయనిక నిశ్చితార్థ వేడుక జరిగినట్లు తెలుస్తోంది. రెండు కుటుంబాల పెద్దల సమక్షంలలో వీరిద్దరు ఉంగరాలు మార్చుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ వైరలవుతున్నాయివీరి నిశ్చితార్థ వేడుకలో అల్లు కుటుంబంతోపాటు మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్ సైతం కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. ఇటీవలే తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు అల్లు శిరీష్. వీరి నిశ్చితార్థ వేడుకలో అల్లు కుటుంబంతోపాటు మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్ సైతం కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. ఇటీవలే తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు అల్లు శిరీష్.నిన్న అల్లు శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట చక్కర్లు కొట్టింది. అక్టోబర్ 31న తమ సొంతింట్లో నిశ్చితార్థ వేడుక కోసం చేసుకున్న ఏర్పాట్లకు వరుణుడు ఆటంకం కలిగించాడని ఎంగేజ్మెంట్ డెకరేషన్ వర్క్స్ ఫోటోస్ షేర్ చేసిన సంగతి తెలిసిందే. నిన్న అల్లు శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట చక్కర్లు కొట్టింది. అక్టోబర్ 31న తమ సొంతింట్లో నిశ్చితార్థ వేడుక కోసం చేసుకున్న ఏర్పాట్లకు వరుణుడు ఆటంకం కలిగించాడని ఎంగేజ్మెంట్ డెకరేషన్ వర్క్స్ ఫోటోస్ షేర్ చేసిన సంగతి తెలిసిందే.'చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను%ౌ% కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్' అంటూ శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట తెగ వైరలయ్యింది. ఇక ఇప్పుడు హైదరాబాద్ లోని తమ సొంతింట్లోనే శిరీష్, నయనికల ఎంగేజ్మెంట్ జరిగింది. 'చలికాలంలో అవుట్‌డోర్ నిశ్చితార్థం ప్లాన్ చేశాను%ౌ% కానీ వాతావరణం, దేవుడికి వేరే ప్లాన్స్ ఉన్నాయ్' అంటూ శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట తెగ వైరలయ్యింది. ఇక ఇప్పుడు హైదరాబాద్ లోని తమ సొంతింట్లోనే శిరీష్, నయనికల ఎంగేజ్మెంట్ జరిగింది.

## మైమరపిస్తున్న మిథిలా పాల్కర్



ఓరి దేవుడా సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది మిథిలా పాల్కర్.. ఈ సినిమాలో మిథిలా అందంతో , క్యూట్ స్మైల్ తో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది.ఈమె స్మైల్ తో అభిమానులను మాత్రం గట్టిగానే సంపాదించి ముంబై ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్ .ఓరి దేవుడా సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది మిథిలా పాల్కర్.. ఈ సినిమాలో మిథిలా అందంతో , క్యూట్ స్మైల్ తో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది.ఈమె స్మైల్ తో అభిమానులను మాత్రం గట్టిగానే సంపాదించి ఈ ముంబై ముద్దుగుమ్మ.ఓరి దేవుడా సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది మిథిలా పాల్కర్.. ఈ సినిమాలో మిథిలా అందంతో , క్యూట్ స్మైల్ తో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది.ఈమె స్మైల్ తో అభిమానులను మాత్రం గట్టిగానే సంపాదించి ఈ ముంబై ముద్దుగుమ్మ. సినిమా అభిమానులకు 'కారవాన్', వెబ్ ప్రియులకు 'లిటిల్ థింగ్స్' తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు.సినిమా అభిమానులకు 'కారవాన్', వెబ్ ప్రియులకు 'లిటిల్ థింగ్స్' తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు.ఇక తెలుగులో చేసింది ఒకే ఒక్క సినిమా అయినా కూడా ఈ బ్యూటీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. అంతకు ముందు 'కట్టి బట్టి' మూవీ ద్వారా హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఆ సినిమాలోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది ఏ ముద్దుగుమ్మ.ఇక తెలుగులో చేసింది ఒకే ఒక్క సినిమా అయినా కూడా ఈ బ్యూటీ మంచి క్రేజ్ తెచ్చుకుంది. అంతకు ముందు 'కట్టి బట్టి' మూవీ ద్వారా హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఆ సినిమాలోనూ తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది ఏ ముద్దుగుమ్మ.ఇక నెట్ ఫిక్స్ వెబ్ సిరీస్ 'లిటిల్ థింగ్స్' తో ఫేమస్ అయింది. ప్రస్తుతం ఆమె ఫ్యాషన్ బిజినెస్ లో బిజీగా ఉంది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గాఉండే మిథిలా ఎప్పటికప్పుడూ తన ఫోటోలను అప్ లోడ్ చేస్తూ నెట్టింట హీట్ పుట్టిస్తుంది.ఇక నెట్ ఫిక్స్ వెబ్ సిరీస్ 'లిటిల్ థింగ్స్' తో ఫేమస్ అయింది. ప్రస్తుతం ఆమె ఫ్యాషన్ బిజినెస్ లో బిజీగా ఉంది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మిథిలా ఎప్పటికప్పుడూ తన ఫోటోలను అప్ లోడ్ చేస్తూ నెట్టింట హీట్ పుట్టిస్తుంది.తాజాగా ఈ బ్యూటీ పింక్ కలర్ డ్రస్ లో కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. లేటెస్ట్ ఫొటోస్ తో మరోసారి కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో తన అందాలతో కుర్రాళ్లకు కరెంట్ షాక్ ఇస్తుంది మిథిలా పాల్కర్.తాజాగా ఈ బ్యూటీ పింక్ కలర్ డ్రస్ లో కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. లేటెస్ట్ ఫొటోస్ తో మరోసారి కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో తన అందాలతో కుర్రాళ్లకు కరెంట్ షాక్ ఇస్తుంది మిథిలా పాల్కర్.


## పక్కా కమర్షియల్ సినిమా 'మాస్ జాతర' రవితేజ

## ఖాతాలో హిట్ పడిందా సినిమా: మాస్ జాతర




సమర్పణ: శ్రీకర స్టూడియోస్
నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్
విడుదల: అక్టోబర్ 31 ప్రీమియర్స్ తో.నటీనటులు: రవితేజ, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, నరేష్, నవీన్ చంద్ర, హైపర్ ఆది, అజయ్ ఘోష్, ప్రవీణ్, వీటీవీ గణేష్, నవ్య స్వామి, తారక్ పొన్నప్ప తదితరులుసంగీతం: భీమ్స్‌కెమెరా: విదు అయ్యన్నఎడిటింగ్: నవీన్ నూలిమాటలు: నందు సవిరిగానరచన దర్శకత్వం: భాను భోగవరపునిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యకథ:లక్ష్మణ్ భేరి (రవితేజ) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోతాడు. తన తండ్రిలాగా పోలీస్ కావాలని కలలు కంటాడు. కానీ అతని తాత హనుమాన్ భేరి (రాజేంద్రప్రసాద్) అందుకు ఒప్పుకోడు. తన కొడుకులాగా మనవడిని కూడా అదే యూనిఫార్మ్ లో పోగొట్టుకోవాల్సి వస్తుందేమోనని అతని భయం. అయినా లక్ష్మణ్ పట్టుబడతాడు. చేసేదేమీ లేక చివరికి రైల్వే పోలీస్ కావడానికి అనుమ తిస్తాడు హనుమాన్. అక్కడ రిస్క్ తక్కువన్నది అతని ఫీలింగ్. అయితే లక్ష్మణ్ మామ పోలీస్ ఆఫీసర్ (సముద్రఖని) మాత్రం మేనల్లుడిలో ఫైర్‌కి తగ్గ పని చెబుతానని మాటిస్తాడు. ఆ మాట ప్రకారమే కేసులను తన మేనల్లుడు ఉన్న రైల్వే స్టేషన్ పరిధిలోకి డైవర్ట్ చేస్తుంటాడు. అలా%ౌ% ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి ట్రాన్స్ ఫర్ అవుతుంటాడు లక్ష్మణ్. అడవివరంలో శీలావతి గంజాయి సమస్య ఉందని తెలుసుకుని అక్కడికి తన మేనల్లుడిని పంపిస్తాడు పోలీస్ ఆఫీసర్. స్టేషన్‌లో దిగగానే అన్యా యాన్ని ప్రశ్నించడం మొదలుపెడతాడు లక్ష్మణ్. అయితే అక్కడి లోకల్ అధికారులు అతనికి సహకరించరు.మరోవైపు అడవి వరంలో తులసి (శ్రీలీల) అనే టీచర్‌తో పరిచయం అవుతుంది లక్ష్మణ్‌కి. అప్పటిదాకా పెళ్లి కాని లక్ష్మణ్ ఆమెని ప్రేమిస్తాడు. ఆ ఊళ్లోనే శివుడు (నవీన్ చంద్ర) అని ఓ గంజాయి వ్యాపారి ఉంటాడు. చుట్టు పక్కల ఊళ్లల్లో రైతులతో గంజాయి పండించి కలకత్తాలో ఉన్న పాత్రోకి విక్రయిస్తుంటాడు. తను మనసుపడ్డ గంగ (నవ్య)ను బలవంతంగా తీసుకొచ్చి ఇంట్లో గొలుసులతో కట్టేస్తాడు. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు.. ఈ విషయాలన్నీ లక్ష్మణ్ దృష్టికి వస్తాయి. ఒక్కో విషయాన్ని చేధించుకుంటూ వెళ్తాడు. ఈ క్రమంలో అతనికి తులసి గురించి ఓ నిజం తెలుస్తుంది. అది ఏంటి? అసలు తులసి ఎవరు? శివుడితో తులసికి ఉన్న సంబంధం ఏంటి? శివుడి ఇంట్లో ఉన్న గంగను అడవి మనుషులు అంత ప్రేమగా ఎందుకు చూసుకున్నట్టు? అసలు పాత్రో ఎవరు? హనుమాన్ భేరి ఫ్లాష్ బ్యాక్ ఏంటి? ఇవన్నీ సినిమాలో ఎప్పటికప్పుడు ఇంట్రెస్ట్ క్రియేట్ చేసే అంశాలు.ఎవరెలా చేశారు?పోలీస్ ఆఫీసర్ కేరక్టర్ రవితేజకు కొట్టిన పిండి. కోరమీసాన్ని ఎగదువ్వుతూ రవితేజ డైలాగులు చెబుతుంటే వింటేజ్ పోలీస్ గెటప్పులను మరోసారి గుర్తుచేసుకుంటారు ఫ్యాన్స్. రైల్వే ట్రాక్ మీద, రైల్వే స్టేషన్‌లో రవితేజ కనిపించే సన్నివేశాలన్నీ మరో రేంజ్ స్వాగ్ అన్నమాట. శ్రీలీల చీరకట్టులోనూ, లంగా ఓణీలోనూ కనిపించినా స్క్రీన్ మీద కలర్‌ఫుల్‌గా అనిపించారు. తండ్రి కేరక్టర్‌లో నరేష్, తాత కేరక్టర్‌లో రాజేంద్రప్రసాద్, కరడుగట్టిన శివుడుగా నవీన్ చంద్ర, రైల్వే పోలీస్ సుబ్రమణ్యంగా ప్రవీణ్, పాత్రో అసిస్టెంట్‌గా వీటీవీ గణేష్, శివుడు వైపు నిలుచున్న వ్యక్తులుగా హైపర్ ఆది, అజయ్ ఘోష్.. ప్రతి ఒక్కరూ తమ పరిధి మేర చక్కగా నటించారు.ఎలా ఉంది?నందు రాసిన డైలాగులు అక్కడక్కడా ప్రేక్షకులను బాగానే నవ్వించాయి. అడవివరం స్టేషన్, లొకేషన్లు, నైట్ షూట్, జాతర ఎపిసోడ్స్ ని బాగా డీల్ చేశారు డైరక్టర్. ఎటొచ్చీ కథే ఆల్రెడీ తెలిసినట్టు, చూసినట్టు అనిపిస్తుంది. అవినీతికి పాల్పడి కొడుకును పోగొట్టుకున్న పోలీస్, న్యాయాన్ని నమ్ముకున్నప్పుడు తానే లేకుండా పోతాడు%ౌ% ఇలాంటి కొన్ని పాయింట్స్ ని కొత్తగా చెప్పే ప్రయత్నం చేశారు డైరక్టర్. రచన పరంగా టోటల్ యాంబియన్స్ ని కొత్తగా క్రియేట్ చేసినప్పటికీ, రవితేజ మార్క్ హిట్ సినిమాల తాలూకు స్పెషల్ అంశాలు చాలా చోట్ల గుర్తుకొస్తాయి. అందులోనూ శీలావతి, గంజాయి, అడవివరం అనేసరికి రీసెంట్‌గా రిలీజ్ అయిన ఘాటిని గుర్తుచేసుకున్నారు ప్రేక్షకులు. పలు సన్నివేశాల్లో బలం లేకపోయినా హుషారైన నేపథ్య సంగీతంతో వాటిని రక్తికట్టించే ప్రయత్నం చేశారు భీమ్స్. యాక్షన్ ఎపిసోడ్స్ గగుర్పొడిచేలా ఉన్నాయి. ఫస్టాఫ్ లో ఉన్న ఫ్లో, సెకండ్ హాఫ్లోనూ ఉండుంటే బావుండేది. సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపించేసరికి కొన్ని సందర్భాల్లో ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెట్టినట్టు అయింది. పాత్రో కేరక్టర్‌ని చివరి దాకా రివీల్ చేయకుండా సస్పెన్స్ మెయింటెయిన్ చేసిన తీరు ఆకట్టుకుంది. మొత్తానికి మాస్ మహరాజ్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఈ సినిమా. మాస్ మహరాజ్ ఒన్ మ్యాన్ షోలా కట్ చేశారు సినిమాను.

## ఆ హీరో సినిమాలో నటించి తప్పు చేశాను



సినీరంగంలో గుర్తింపు రావాలంటే అందం, ప్రతిభతోపాటు అదృష్టం కూడా ముఖ్యమే. వరుసగా హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు రావడం చాలా కష్టం. అలాంటి వారిలో హీరోయిన్ మీనాక్షి చౌదరి ఒకరు. కొన్నాళ్లుగా తెలుగులో బ్యాక్ టూ బ్యాక్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఇప్పుడు సరైన బ్రేక్ కోసం చూస్తుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలతో వరుసగా విజయాలను ఖాతాలో వేసుకున్నారు. దీంతో దక్షిణాదిలో డిమాండ్ ఉన్న హీరోయిన్ గా మారారు. కానీ ఇప్పుడు ఈ బ్యూటీ తెలుగులో సరైన అవకాశం కోసం వెయిట్ చేస్తుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలతో వరుసగా విజయాలను ఖాతాలో వేసుకున్నారు. దీంతో దక్షిణాదిలో డిమాండ్ ఉన్న హీరోయిన్ గా తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఓ సినిమా విషయంలో తాను తప్పు చేశానని అంటుంది మీనాక్షి. గతంలో ఓ సినిమా చేసినందుకు ఎంతో బాధపడ్డానని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ సినిమా మరేదో కాదండి. దళపతి విజయ్ నటించిన గోట్. తెలుగు, తమిళం భాషలలో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఓ సినిమా విషయంలో తాను తప్పు చేశానని అంటుంది మీనాక్షి. గతంలో ఓ సినిమా చేసినందుకు ఎంతో బాధపడ్డానని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ సినిమా మరేదో కాదండి. దళపతి విజయ్ నటించిన గోట్.విజయ్ దళపతి నటించిన ది గోట్ చిత్రంలో నటించింది మీనాక్షి. అయితే ఆ సినిమా విడుదల తర్వాత తన పాత్రపై సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన పాత్ర పై వచ్చిన విమర్శలు చూసి ఎంతో బాధపడ్డానని.. వారం రోజులు డిప్రెషన్ లోకి వెళ్లానని తెలిపింది. విజయ్ దళపతి నటించిన ది గోట్ చిత్రంలో నటించింది మీనాక్షి. అయితే ఆ సినిమా విడుదల తర్వాత తన పాత్రపై సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన పాత్ర పై వచ్చిన విమర్శలు చూసి ఎంతో బాధపడ్డానని.. వారం రోజులు డిప్రెషన్ లోకి వెళ్లానని తెలిపింది.ఆ ట్రోల్స్ వల్ల తాను ఎంచుకునే కథలు, సినిమాలపై మరింత ఫోకస్ పెట్టాలని అర్థమైందని.. అప్పటి నుంచి తన పాత్రకు ఇంపార్టెన్స్ ఉన్న వాటినే అంగీకరించాలని నిర్ణయించుకున్నట్లు మీనాక్షి వెల్లడించింది. ఆ తర్వాత పాత్ర ప్రాధాన్యత ఉన్న సినిమాలు సెలక్ట్ చేసుకుంటుంది మీనాక్షి. ఆ ట్రోల్స్ వల్ల తాను ఎంచుకునే కథలు, సినిమాలపై మరింత ఫోకస్ పెట్టాలని అర్థమైందని.. అప్పటి నుంచి తన పాత్రకు ఇంపార్టెన్స్ ఉన్న వాటినే అంగీకరించాలని నిర్ణయించుకున్నట్లు మీనాక్షి వెల్లడించింది. ఆ తర్వాత పాత్ర ప్రాధాన్యత ఉన్న ఇక లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల తర్వాత వరుస అవకాశాలతో బిజీగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఈ బ్యూటీ ఉన్నట్లుండి ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంది. ఇక లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల తర్వాత వరుస అవకాశాలతో బిజీగా ఉంటుందని అనుకున్నారు. కానీ ఈ బ్యూటీ ఉన్నట్లుండి ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ సందడి చేస్తుంది

## బిగ్ బాస్ తెలుగు 9లో మరో ట్విస్ట్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం ప్రసారమైన ఎపిసోడ్‌లో భావోద్వేగాలతో పాటు హౌస్‌లో సరికొత్త మార్పులు చోటుచేసుకున్నాయి. 54వ రోజు జరిగిన కెప్టెన్సీ కంటెండర్ టాస్క్ చాలా ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఇదే సమయంలో హౌస్‌లోకి రీ–ఎంట్రీ ఇచ్చిన దమ్ము శ్రీజ మరోసారి ఎలిమినేట్ అయ్యారు. ప్రేక్షకుల ఓటింగ్ ప్రకారం భరణికి హౌస్‌లో పర్మనెంట్ కంటెస్టెంట్‌గా కొనసాగే అవకాశం లభించింది. దీంతో శ్రీజ మరోసారి బయటకు వెళ్లగా, ఇంటి సభ్యులు ఆమెకు ఎమోషనల్‌గా సెండాఫ్ ఇచ్చారు. ముఖ్యంగా కళ్యాణ్.. శ్రీజ వెళ్లిపోతుండడంతో కన్నీళ్లు పెట్టుకున్నాడు.శ్రీజ ఎలిమినేషన్ తర్వాత బిగ్ బాస్.. భరణికి ఒక ముఖ్యమైన బాధ్యత అప్పగించారు. అది కెప్టెన్సీ కంటెండర్లను ఎంపిక చేయడం. ఈ క్రమంలో భరణి తనతో పాటు సాయి, తనూజ, దివ్య, నిఖిల్‌లని కెప్టెన్సీ రేసులో నిలిపాడు. బిగ్ బాస్ "డీజే కెప్టెన్" అనే టాస్క్ ఇచ్చారు. ఇందులో కంటెండర్లు ఒక్కొక్కరుగా స్టేజ్‌పైకి వెళ్లి డ్యాన్స్ చేయాలి. ఆ కంటెండర్‌కు సపోర్ట్ చేయాలనుకునే సభ్యులు మరో స్టేజ్‌పై డ్యాన్స్ చేయాలి. మ్యూజిక్ ఆగే సమయానికి ఎంతమంది సపోర్ట్‌గా ఉన్నారో ఆధారంగా విజేతను నిర్ణయించారు. ఈ టాస్క్‌లో తనూజకు 8 మంది సభ్యులు సపోర్ట్ చేయగా, ఆమె తర్వాతి స్థానంలో దివ్య నిలిచింది. భరణి తన టర్న్ రాకముందు మాధురిని బతిమాలుతూ "నాకు సపోర్ట్ చేయడంలో నీకు ఏమైనా ఇబ్బంది ఉందా? మన మధ్య ఏమైనా గొడవలు ఉన్నాయా?" అని అడిగాడు. చివరికి మాధురి భరణి కోసం డ్యాన్స్ చేసి సపోర్ట్ చేసింది.


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com